# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7, మార్చి 2023 16 పేజీలు


## ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం




2లో...

## ఎన్టీపీసీ బూడిద
# అక్రమ రవాణా




గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎన్టీపీసీ-ఆర్ఎన్టీపీసీ) సంస్థకు చెందిన బూడిద అక్రమంగా రవాణా జరుగుతుంది. ప్రతి రోజుకు దాదాపుగా 850 లారీల ద్వారా సుమారు 50లక్షల రూపాయలు అక్రమ దందా జరుగుతున్నప్పటికీ అధికారులు కూడా కనీసం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న దందాలు ఒక్క రోజు అంత పెద్ద మొత్తంలో కలెక్షన్లు ఉండటంతో సంబంధిత ఉన్నత అధికారుల అదృశ్య హస్తాలు కూడా ఉన్నాయి అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న అక్రమ రవాణాకు ఏ ఒక్క చిన్న అంతరాయం కూడా జరగకపోవడం పట్ల కూడా పలువురి అనుమానాలను ధ్రువీకరిస్తున్నాయి. ప్రస్తుతం టెండర్ కాలపరిమితి దాటి ఉన్నందు వలన దొరికినకాడికి దోసుడే అనే పద్ధతిగా ఈ అక్రమ రవాణా జరుగుతుంది.

2 లో..

**రోజుకు 850 లారీలు**
**రూ.50లక్షల వసూలు**
**నిద్రపోతున్న నిఘా విభాగం**
**కళ్లు మూసుకున్న ప్రతిపక్షాలు**
**పైచేయిగా అధికార మంత్ర దండం**
**విస్మయం చెందుతున్న పరిశీలకులు**



## గంజాయి మత్తులో
# యువత

విచ్చల విడిగా అమ్మకాలు
గ్రామాలకు పాకిన గజాయి విక్రయాలు
పాఠశాల, కళాశాలల, విద్యార్థులే లక్ష్యం
యువత మత్తులో విద్యార్థినిలను వేధింపులు,
చోరీలు, ఇతరులపై దాడులు, కేసులు
డబ్బులకై తల్లి దండ్రులపై దాడులు
పెడదారిన పడుతున్న యువత
గంజాయి కట్టడిలో పోలీసుల వైఫల్యం

3 లో...

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : విద్యార్థులు యుక్త వయస్సులో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగం పొంది కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తారని తల్లిదండ్రులు కళలు కంటుంటే వీళ్లు మాత్రం మత్తు పదార్థాలకు బానిసై అగాయిత్యాలు, తల్లి దండ్రులపై దాడులు చేస్తున్నారు.

## అఖరికి దేవుళ్ళకు కూడా
# అబద్ధపు హామీలేనా..?

2లో...

- కొండగట్టులో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్

మల్యాల, ప్రభాత వార్త: అబద్ధపు హామీలతో ప్రజలను మభ్య పెట్టడమే కాకుండా ఆఖరికి దేవుళ్ళను కూడా నమ్మిస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మహిళా ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా
# నిధుల మంజూరు




2వ పేజీలో...

**వడ్డీలేని రుణాలు, అభయహస్తం నిధులు విడుదల చేస్తాం**
**మహిళలకు భద్రత కల్పించేందుకు చర్యలు**
**మహిళలకు అసెంబ్లీ, పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంఘాలలోని 54 లక్షల మందికి 18 వేల కోట్లను ఆర్థిక స్వావలంభన కింద అందిస్తున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

# ఎన్టీపీసీ బూడిద అక్రమ రవాణా ?

మొదటి పేజీ తరువాయి...

ఈ నెల 15వ తేదీ తరువాత అధికారికంగా టెండర్ నిర్వహిస్తారు. అంటే ఈ లోగా ఎంత వీలైతే అంత దోపిడీ చేయాలని మాఫియా నిర్వహకులు ప్రయత్నాలు చేస్తున్నారు. వీలైనంత ఎక్కువ ట్రిప్పులు ఈ పది రోజులలో చేరవేయడానికి అక్రమ వ్యాపారులు వ్యూహాత్మకంగా చీప్ ట్రిక్కులు ఉపయోగించి కొంత ఆఫర్లతో ఎక్కువ ట్రిపులు పంపించడానికి ప్రయత్నాలు జరుగుతూన్నాయి. ఓపెన్ టెండర్ అయితే ఇక్కడ ఒక లారీ బూడిద ధర కనీసం 12వేల రూపాయలు పలుకుతుంది. అందుకే ఇప్పుడు కేవలం ఒక ట్రిప్ బూడిద ధర 6వేల రూపాయలు నిర్ణయించారు. ఇప్పుడు ఇటుక బట్టీల నిర్వహకులు రానున్న వర్షాకాలంలో కూడా సరిపోయే విధంగా బూడిద మరి అదనంగా కూడా కొన్ని లారీలు అధికంగా చవకబారున వస్తున్న సందర్భంలో అదనంగా తీసుకుంటారు. ఇప్పుడు ఎన్ని ట్రిప్పుల బూడిద పోతే అన్ని ఆరు వేల రూపాయలు అంటే ఒక్క రోజుకు 850 లారీలు అన్న టార్గెట్ పెట్టుకున్నప్పటికీ కనీసం 800 పోయిన 48లక్షల రూపాయలు ఒక్క రోజు దందా ఇదంతా ప్రభుత్వానికి జమా అయ్యే డబ్బులు కదా ఇదంతా ప్రైవేట్ జేబులు నిండుతున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న అవినీతి పట్ల ఏ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా ఉ ండటం అనేది కేవలం తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజక వర్గంలో మాత్రమే జరుగుతున్నట్లు కనిపిస్తుంది.

**మూడు సంస్థలకు పర్మిట్లు ఉన్నవి..:** ప్రస్తుతం ఎన్టీపీసీ యాష్ పాండ్ నుంచి కేవలం మూడు సంస్థలకు మాత్రమే అనుమతి ఉంది. ఇందులో ఒకటి ఆదిలాబాద్ జిల్లాలోని రేపల్లె సమీపంలో జరుగుతున్న జాతీయ రోడ్డు నిర్మాణం కోసం ఒక సంస్థ ఇక్కడి నుంచి బూడిద తీసుకునే అనుమతి ఉంది. మరోటి సింగరేణి సంస్థ వారు బొగ్గు గనులలో నింపడానికి ఒక సంస్థకు అనుమతి ఉండగా, మరో అనుమతి ఎన్టీపీసీ ప్లాంట్ లోపల అవసరాలకు ఒక అనుమతి మాత్రమే కలిగి ఉంది. ఇప్పుడు ఇంత రాజా మార్గంలో ప్రతి రోజు కొన్ని వందల సంఖ్యలలో భారీ వాహనాలు అయిన లారీల ద్వారా అక్రమ రవాణా జరుగుతుంది. అయినా ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.

**ఒక్క పోలీసులే బాధ్యులు కాదు..:** ఇంత పెద్ద మొత్తంలో జరిగే ఈ బూడిద అక్రమ రవాణాకు కేవలం ఒక్క పోలీసు శాఖ అధికారులు మాత్రమే బాధ్యులు కాదు. అందుకు ప్రధానంగా రామగుండం ఎన్టీపీసీ అధికారులు ముఖ్య పాత్ర పోసించాలి. ఇంత బహిరంగంగా జరుగుతున్న అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎన్టీపీసీ అధికారులకు కూడా సమాచారం ఇస్తున్నారు. దానికి వారు ఏ మాత్రం చర్యలు తీసుకున్నారో ఇక్కడ చెప్పాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వారు ఫిర్యాదు రాగానే వారి ఆధీనంలో ఉన్న సిఐఎస్ఎఫ్ లాంటి రక్షణ దళాలను ఉపయోగించినట్లు చెప్పుకున్నారు. మరి జిల్లాలోని పెద్దపల్లి, కరీంనగర్, హుస్నాబాద్, సిద్ధిపేట, బెజ్జంకి తదితర ప్రాంతాలలోని ఇటుక బట్టీలకు తరలిపోతున్న బూడిద, బొగ్గు మరిత ఎక్కడి నుంచి రవాణా జరుగుతుందనే విషయాన్ని స్పష్టంగా ఆయా యాజమానులు ఇవాల్సి ఉంటుంది. అంటే ఇదంతా ఎవరో ఒక అదృష్య హస్తం ఉన్నది అనే మాట నూటికి నూరు శాతం నిజం కదా ?

**ఎన్టీపీసీ ఉన్నతాధికారుల హస్తం..?**

ఈ అక్రమ దందాల వెనుక రామగుండం సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఉన్నతాధికారుల అదృష్య హస్తం ఉందన్న వాధనలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఎన్టీపీసీ ఈడి స్థాయి అధికారులు ఖచ్చితంగా ఈ అక్రమ దందాలు నిరోధించడానికి మార్గాలు లేవా ? పెద్ద సాయుధ దళాలతో వారికి సిఐఎస్ఎఫ్ లాంటి దళాలు ఉండగా, శిక్షణ పొందిన దళాలు ఎందుకు వినియోగించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే ఒక ఎన్టీపీసీ లాంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన ఉన్నత స్థాయి అధికారి లేఖ వ్రాస్తే జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందిస్తారు అన్న వాధనలు వస్తున్నాయి. ఈ అక్రమ రవాణాకు సంబంధించిన ఎవరైనా ప్రముఖ ప్రాధాన్యత కలిగిన నాయకులు లేదా అంతకంటే పెద్ద అధికారి లాంటి వారి అదృష్య హస్తాలు మెండుగా ఉన్నాయన్న బలమైన వాధనలు వినిపిస్తున్నా. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధీనంలో బలమైన నిఘా విభాగం కూడా ఉంటుంది. అంటే ఆర్ఎన్టీపీసీ లాంటి సంస్థ ఆపాలనుకుంటే ఈ అక్రమ దందాలు పోలీసు అధికారుల ప్రమేయం లేకుండా వియవంతంగా అడ్డుకోవచ్చు అన్న వాధనలు అయితే వస్తున్నాయి.

# మహిళా ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా నిధుల మంజూరు

మొదటి పేజీ తరువాయి...

కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, ఎల్ఎండి కాలనీలోని రామ్‌లీలా మైదానంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభాతభేరి, స్త్రీ శక్తి పురస్కారాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట ఎల్ఎండి కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా రామ్ లీలా మైదానానికి చేరుకొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీంతో రాష్ట్రానికి కొత్తగా 20 వేల కంపెనీలు వచ్చాయని, కంపెనీల రాకతో తెలంగాణలో 30 లక్షల కొలువులు పెరిగాయన్నారు. ఆడబిడ్డను చదివిస్తే, ఏ తోడు లేకున్నా తాను చదువుకున్న చదువు ఆమెకు జీవితాంతం తోడుంటుందన్నారు. ఎంత కష్టమైనా సరే ఆడబిడ్డలను వీలైనంత వరకు తల్లిదండ్రులు చదివించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయ స్థాయిలో తీసుకెళ్లేందుకు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా మారిందన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరంగా మారాయన్నారు. స్వంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పాలు, పెరుగు, నెయ్యిపై పన్ను వేస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. నిత్యావసర ధరలు బిజెపి పాలనలో ఆకాశానికంటుతున్నాయని విమర్శించారు. అనంతరం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన ఘనత కవిత అన్నారు. మహిళలకంటూ ఒకరోజు కాదు మహిళ లేనిదే ఒకరోజు కూడా గడవదన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ గడ్డపై ఆడపిల్లగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సామాన్య గిరిజన కుటుంబంలో పుట్టిన తాను ఇప్పుడు మంత్రిగా ఉండటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకాన్ని యావత్ దేశమే ఆసక్తిగా చూస్తోందన్నారు. గర్భిణీల కోసం 250 కోట్ల కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఇవ్వబోతున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ లోక్‌సభలో, రాజ్యసభలో, శాసనసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న ఆందోళనకు మద్ధతు ఇవ్వాలన్నారు. ఈ తీర్మానానికి ప్రతి మహిళ మద్ధతు తెలపాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించబడితే లోక్‌సభా 185 మంది మహిళా ఎంపిలు ఉంటారన్నారు. అనంతరం పలువురు మహిళా కళాకారులను, ఆశ, పారిశుద్ధ్య కార్మికులను, గ్రామ సంఘాల సభ్యులను, గాయనీలను ఘనంగా ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, డిడబ్ల్యూవో సబిత, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆఖరికి దేవుళ్ళకు కూడా అబద్ధపు హామీలేనా..?

మొదటి పేజీ తరువాయి...

సోమవారం ఆయన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి తీర్ధ ప్రసాదం అందించారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... ఇటీవల కొండగట్టుకు 100 కోట్లు కేటాయించినట్లు ప్రకటించిన సిఎం ఆలయానికి వచ్చి 500 కోట్లు ఇస్తానని ఇంకా కావాలంటే 1000 కోట్లు ఇస్తానని నోటికి వచ్చినంత చెప్పి వెళ్ళారని, చిత్తశుద్ధి ఉంటే 500 కోట్లు వెంటనే విడుదల చేసి అభివృద్ధి పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో సిఎం తనయ హనుమాన్ చాలీసా పారాయణం పేరుతో జపాలు చేపట్టి 125 అడుగుల విగ్రహాన్ని నిర్మిస్తామని నమ్మించినారని ఆయన ఆరోపించారు. అభివృద్ధి పేరుతో ఒకరు, భక్తి పేరుతో మరొకరు ఇలా చివరికి దేవుళ్ళను కూడా వాగ్ధానాలతో నమ్మిస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. కొండగట్టు అభివృద్ధికి సిఎం ఇచ్చిన హామీ నెరవేరుతుందనే నమ్మకం తనకు లేదని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొండగట్టుకు అన్ని విధాల అభివృద్ధి పరిచే బాధ్యత తామేదని కూడా రేవంత్ రెడ్డి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాద దుర్ఘటనలో 70 మంది వరకు మృతి చెందగా కనీసం వారిని పరామర్శించలేదని వారికి పరిహారాలు అందక రోడ్డున పడ్డారని ప్రమాదం అనంతరం చేసింది కేవలం రోడ్డు పక్కన గోడ నిర్మాణం తప్ప మరేమి లేదన్నారు. 600 ఏళ్ళ చరిత్ర గల కొండగట్టు అంజన్న ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజలు సుబిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, చొప్పదండి నియోజకవర్గం నాయకులు మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా
# విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం

మొదటి పేజీ తరువాయి...



- సర్కారీ వైద్యంపై ప్రజలకు పెరిగిన నమ్మకం
- గెలికి కయ్యాలు పెట్టుకునేవారున్నారు...అప్రమత్తంగా ఉండాలి
- ఏం చేశారో...ఏం చేస్తారో చెప్పి ప్రజల మనసు గెలుకుకొండి
- షాదిఖాన టెంట్, సామాగ్రికి 10 లక్షలు కేటాయిస్తా
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 06, ప్రభాతవార్త** కుల, మతాలకు అతీతంగా గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలను ప్రపంచంతో పోటీపడే పౌరులుగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సిరిసిల్ల పట్టణంలో మైనారిటీ సంక్షేమ శాఖ, ఎమ్మెల్యే నిధులు ఒక కోటి 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ముస్లీం షాదీఖాన భవనంను మంత్రి ప్రారంబించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ కొంత మంది కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఏ కులం, మతంలో పుట్టినా పేదవాడు పేదవాడేనని అందుకే సిఎం కెసిఆర్ పేదరికమే గీటురాయిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణలో పేదలకు కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పెర్కొన్నారు. గురుకులాల ద్వారా మంచి శిక్షణ అందించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల పిల్లలను ప్రపంచంతో పోటిపడే పౌరులుగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అంకితబావంతో కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 1000 గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా గురుకుల విద్యపై 6 వేల కోట్లను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఏటా 1.20 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఏర్పడ్డకా సిఎం కెసిఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కుల, మతాలకు అతీతంగా పనిచేశారని, ప్రజలను ప్రజలుగా చూశారే తప్ప మతం పేరు మీద, కులం పేరు మీద ఎప్పుడు రాజకీయం లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే తలమానికంగా నిలుస్తాయని తెలిపారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముదుసలి వరకు పథకాలతో పేద ప్రజలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, జెఎన్‌టియూ కళాశాల సహ అనేక కళాశాలలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. ఓవర్సిస్ విద్యా నిధి కింద విదేశాల్లో ఏడు వేల మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నా ఏకైన ప్రభుత్వం తెలంగాణ అని తెలిపారు. పథకాలు లబ్ది పొందేందుకు కుల, మత రాజకీయ, వర్గ బేదాలేమి లేవన్నారు. అర్హులైతే చాలు పక్కాగా వారికి సంక్షేమ పథకాలు వర్తింప జేస్తున్నట్లు తెలిపారు. బాద్యాతాయుత ప్రతి పక్షాలు నిరాదారమైన ఆరోపణలు కాకుండ తాము ఏం చేశారో, ఏం చేస్తారో చెప్పి ప్రజల మనసులు గెలుచుకోవలన్నారు. పల్లె దవాఖానాలు, బస్తీ దఖాఖానాలతో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుడితే కెసిఆర్ కిట్ ఇచ్చి మగయితే 12 వేలు, ఆడబిడ్డయితే 13 వేలు ఇస్తుండడంతో సర్కార్ దవాఖానాల్లో ప్రసూతీలు పెరిగాయని తెలిపారు. తెలంగాణ రాకముందు 30 శాతం ప్రసవాలు జరిగేవని ఈ రోజు 32 శాతం ప్రసూతీలు సర్కారీ దవాఖానాల్లోనే జరుగుతున్నాయని తెలిపారు. దీంతోనే ప్రజలకు వైద్యంపై నమ్మకం కుదిరిందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాదాన్యత ఇస్తుందన్నారు. ఒకవైపు మనం మంచి చేసుకుంటే పోతుంటే కొంతమంది నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వాళ్లు బాగా అయ్యారని కులం, మతం పేరుతో పంచాయతీలు పెట్టే పనిలేనోళ్లు చాలమంది మార్కెట్లో తిరుగుతున్నారని ప్రతిపక్షా నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యనించారు. నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడడం, కులం, మతం పేరుతో శత్రువుల్లా చూసుకునే వాతవరణం నుంచి కలిసి మెలిసి ఈ దేశాన్ని ముందకు తీసుకుపోయే బాద్యత బాద్యత గల పార్టీల నాయకులపై ఉందని హితవు పలికారు. రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలలు మనం అప్రమత్తంగా ఉండాలని ఎందుకంటే లేని పంచాయితీలు పెట్టి మతం పేరుతో గెలికి కయ్యాలు పెట్టుకునేవారున్నారని వారిని ఓ కంట కనిపెట్టాలని మంత్రి అన్నారు. ముస్లీ షాదిఖానాకు టెంట్, ఇతర సామాగ్రిని సమకూర్చుకునేందుకు పది లక్షల రూపాయలను ఇస్తానని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, మజీద్ కమిటి అద్యక్షులు షేక్ యూసుఫ్, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, నాయకులు ఎండి సత్తార్, ఎండి సలీం, మహమూద్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రుణాలలో లక్కు ఎవరికో....!

**-- మూడు యూనిట్లకు 79 మంది అభ్యర్థుల పోటీ**

**-- 8న లక్కీడ్రాలో ఎంపిక...!!**

మల్యాల, ప్రభాత వార్త:

ఇదేదో భాగ్యలక్ష్మి బంపర్ డ్రా కాదు.... సాక్షాత్తు రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి ఆర్థిక సహాయం అందించేందుకు అభ్యర్థుల ఎంపిక, అర్హతలతో పని లేకుండా ఏకంగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసేందుకు అధికారులు డిసైడ్ చేసిన వైనమిది. జగిత్యాల జిల్లాలో 2022 - 23 సంవత్సరంకు గాను మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి గల నిరుద్యోగుల నుండి అధికారులు 2 నెలల క్రితం దరఖాస్తులను స్వీకరించారు. తమకు లోన్ వస్తుందన్న ఎంతో ఆశతో అనేక మంది మైనార్టీలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. విచిత్రం ఏమిటంటే మల్యాల మండలానికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు కేవలం మూడు మాత్రమే....!! అందులో రెండు లక్షల యూనిట్లు రెండు, ఒక లక్ష యూనిట్ ఒకటి మాత్రమే. కానీ మండల వ్యాప్తంగా 79 మంది దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు కేటాయించిన యూనిట్లు ఎవరికి మంజూరు చేయాలన్నది పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం మండలానికి కేవలం ముగ్గురికే రుణాలు ఇవ్వడం ఏమిటని, దీని కోసం దరఖాస్తు తీసుకుని తమను మభ్యపెట్టడం ఏందని పలువురు మైనార్టీలు అధికారులను కూడా నిలదీశారు. ఈ విషయమై ప్రజా ప్రతినిధులకు కూడా పెద్ద ఎత్తున ఒత్తిళ్ళు కూడా రావడం, ఎవరికి మంజూరు చేసిన బదనాం అవుతాం అని వాటి జోలికి వెళ్ళోద్దని నిర్ణయించు కున్నట్లు తెలిసింది. దీంతో లబ్ధిదారుల ఎంపిక అధికారుల మెడకు చుట్టు కుంది. వారు కూడా ఏ ప్రాతిపదికన చేసిన కూడా లబ్ధిదా రులతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని అంచనాకు వచ్చినట్లు తెలిసింది. దీంతో అధికార యంత్రాంగం మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపికను లక్కీడ్రా ద్వారా చేపట్టాలని అలా అయితే తమకు సమస్యలు ఉండవని భావిస్తున్నారు. ఈనెల 8న మల్యాల మండల పరిషత్‌లో లక్కీడ్రా నిర్వహించడం జరుగుతుందని అధికారులు కూడా ప్రకటన జారీ చేశారు. అయితే ప్రభుత్వ అధికారులు నిర్వహించడం పై కూడా ఇలాంటి దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చే 3 యూనిట్లకు ఇంత మందిని ఇబ్బంది పెట్టడం ఏందని, మండలానికి ఎక్కువ యూనిట్లు మంజూరు కొరకు ప్రయత్నించకుండా లక్కీ డ్రాల కోసం డిసైడ్ కావడం చర్చనీయాంశమైంది. దీంతో లక్కీ డ్రాలో ఎవరికి కలుగుతుందన్నది చర్చనీయాంశంగా మారింది.

## గంజాయి మత్తులో యువత

మొదటి పేజీ తరువాయి

కొందరు విద్యార్థులైతే గంజాయికి బానిసై ఒకరితోని ఒకరు చేడి పోవడం, రోమియో వేషాలు వేస్తు మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థినిలను వేదిస్తూ, చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు, ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వక పోతే దాడులు చేస్తూ జగిత్యాల జిల్లాలో విద్యార్థులు, యువత గంజాయి మత్తులో చిత్తవుతున్నారు. కొందరు విద్యార్థులు, యువకులు ఎక్కువ గంజాయి తీసుకునే వారు సైకోలుగా మారి అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, ఇతరులతో ఘర్షలను పడుతూ కేసుల పాలై కుంటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ ల చుట్టు తిప్పుతున్నారు. గతంలో జగిత్యాల జిల్లాకు నిర్మల్, ఉట్నూర్,ఖనాపూర్, నిజామాబాద్, అదిలాబాద్, బోదన్ తదితర ప్రాంతానుండి ఎక్కువగా గంజాయి సరఫరా అవుతుండేది. పోలీసులు గట్టిగా నిఘ పెట్టడంతో మధ్యలో కొంత వరకు పరఫరా తగ్గింది. కాగా ఈ మధ్య కాలంలో మల్లి గంజాయి పరాఫరా ఎక్కువ కావడంతో పట్టణాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలకు వ్యాపించింది. 9 వతరగతి పిల్లల నుండి మొదలు కొని ఇంటర్, డిగ్రి విద్యార్థుల వరకు అనగా 14 నుండి 25 సంవత్సరాల యువకులు గంజాయి మత్తుకు భానిసై తూగుతున్నారు. జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్డులోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రి కళాశాల ప్రాంతం, బైపాస్ రోడ్డు, భీరయ్య గుడి, మిషన్ కొంపౌండ్, టిఆర్‌నగర్, పెరుకపల్లి, గొల్లపల్లి రోడ్, తాతమ్మగుడి,నర్సింగాపూర్ రోడ్డు, ప్రయివేట్ ఐటిఐ కళాశాల ప్రాంతం, దరూర్‌క్యాంపు, అచ్చుబండ గుడి , లింగంపేట రైల్వే ట్రాక్, ఊరి చివరి ప్రాంతాలు, చెట్ల పొదలు ఉన్న ప్రాంతాలలో ఉదయం మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ఎక్కువగా అడ్డాలు వేస్తు గంజాయి సేవిస్తున్నారు. అంతే కాకుండా కొన్ని రోజుల నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడ యువత గంజాయి ఎక్కువ సేవివిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, భీర్‌పూర్, ధర్మపురి, మల్యాల, గొలపల్లి,ఇబ్రహింపట్నం, వెల్గటూర్, కథలాపూర్, రాయికల్, కొడిమ్యాల మల్లాపూర్ తో పాటు, లక్ష్మిదేవిపల్లి, రంగాపేట, పెంబట్ల కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి సమయంలో తదితర, గ్రామాలలో , మండలాల్లో జోరుగా గంజాయి సరఫరా అవుతుండగా యువత భానిసై ఎక్కువగా సేవిస్తున్నారు. యువత గంజాయితో పాటు, మెడికల్ షాపులలో దొరికే వైటనర్, దగ్గు సిరపులు తాగుతున్నారు. మొదట విద్యర్థులకు ఉచితంగా త్రాగించి అలవాటు చేస్తారు. అలవాటు అయిన విద్యార్థులు ఇంట వద్దనుండి డబ్బులు తీసుకోని గంజాయి కొనుక్కొని తనతోపాటు తన మిత్రులకు అలవాటు చేస్తున్నారు.ఒక సారి అలవాడు పడ్డ వ్యక్తి అ గంజాయి త్రాగే వరకు తన మనసు తన అదీనంలో ఉండదు. దీంతో ఇంట్లో , బయట ఘర్షనలు పడుతుంటారు. ఇంట్లో తన తండ్రి దుభాయి, గల్ఫ్ దేశాలలో ఉండగా ఇంట్లో ఎదో ఒక అబద్దాలు చేపుతూడబ్బులు ఇంటి నుండి తీసుకేల్తు గంజాయి కొనుగోలు చేస్తు జల్సాలకు అలవాటు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం జగిత్యాలలోని కరీంనగర్ రోడ్డులో ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి తన వాహనం పై వెల్లి దరూర్ క్యాంపులో ద్వీచక్ర వాహన దారునిపై దాడి చేసి డబ్బులు తీసుకోని ద్వీచక్రవాహనాన్ని తీసుకేల్లినాడు,ఇప్పటికి అవాహనం అమాకి లభ్యం కాలేదు.లిఫ్ట్ అడిగిన వ్యక్తి మత్తులో ఉన్నట్లు ద్వీచక్ర వాహన యజమాని పేర్కొనడం గమనార్హం. అంతే కాకుండా ఉదయం నుండి వారి వారి ఇండ్లలోకి రాత్రి 12, నుండి 2 మద్య వెల్లడం జరుగుతుంది. కళాశాల, పాఠశాల విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించడం,గంజాయిని అరికట్టాలని, జిల్లాలో విక్రయాలు జరుపుతున్నా వ్యక్తులపై చట్ట ప్రకారం గట్టి చర్యలు తీసుకో ని యువతను, వారి కుటుంబాలను కాపాడాలని కోరుతున్నారు.

## కళలకు కాణాచి అయిన ఖనిలో కళాభవనం లేకపోవడం విచారకరం

**- కళాభవన్ స్థలం వద్ద నిరసన వ్యక్తం చేసిన సిపిఐ నేతలు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కళలకు కాణాచి అయిన గోదావరిఖనిలో కళాభవనం లేకపోవడం విచారకరమని, కళా భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి కళాకారులను ప్రోత్స హించాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. సోమవారం స్థానిక హనుమాన్‌నగర్‌లోని కళాభవన్ ఆడిటోరియం స్థలాన్ని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఇనుముల రాజమౌళితో కలిసి సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని అనేక మంది కళాకారులు ఆడిటోరియం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర, జాతీయ స్థాయి కళాకారులున్న ఈ ప్రాంతంలో వారికి ఆడిటోరియం నిర్మించి ఇవ్వాలని సోయి పాలకులకు లేకపోవడం గర్హనీయమని అన్నారు. తక్షణం స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తి చేసి కళాకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న ప్రజా సమస్యలపై రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మాటేటి శంకర్, ఎర్రల రాజయ్య, వై.లెనిన్, మార్కపూరి సూర్య, దాసరి రామస్వామి, కలువల జగన్, లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## సింగరేణిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవు ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని యాజ మాన్యాన్ని ఐఎన్‌టియుసి వక్తాన డిమాండ్ చేస్తూ లేఖ రాసినట్లు సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ తెలిపారు. జీవో నెంబర్ 433 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగు లందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లీవ్ ప్రకటించిందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం కూడా ఇవ్వాలని, తద్వారా మహిళలకు యాజమాన్యం ఇచ్చే గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే శిక్షణ తరగతి

**మానసిక వికాస నిపుణులు సోరుపాక అయిలయ్య**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రోజున మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు, జ్ఞాపక శక్తి ట్రైనర్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత సోరుపాక అయిలయ్యచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు హెడ్‌మాస్టర్ కానిగంటి రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు, క్రమశిక్షణ, లక్ష్యం ఏర్పాటు, సాధనకు ఆచరించే విధానం, కృషితో నాస్తి దుర్భిక్షం, మన శక్తిని మనం తక్కువ అంచనా వేయకూడదనే పలు అంశాలపై వ్యక్తిత్వ వికాస నిపుణులు సోరుపాక అయిలయ్య విద్యార్థులకు అచ్చ తెలుగు భాషలో బోధించారు. అనంతరం అయిలయ్యను సర్పంచ్, ఎంపిటీసీ, ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, ఎస్ఎంసీ చైర్మన్ గంప రమేష్, ఉపాధ్యాయులు జ్యోత్స్న, గోవర్ధన్, శంకరమ్మ, ప్రతిమ, అయిలయ్య, ప్రతిమ, శంకర్, గ్రామస్థులు పెండ్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**- మోకు దెబ్బ ఆధ్వర్యంలో పాదయాత్ర**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా కల్లు గీతకార్మికుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడ్ డిమాండ్ చేశారు. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న 22 ప్రధాన డిమాండ్లను పరిష్కారం కోసం ఈ నెల 4 మంథనిలో ప్రారంభమైన పాదయాత్ర సోమవారం పెద్దపల్లికి చేరుకుంది. అప్పన్నపేట వద్ద గౌడ సంఘం నాయకులు బొబ్బిలి శ్రీనివాస్, మద్దెల ప్రశాంత్, బురుగు మహేష్, కల్వల ప్రశాంత్, బుర్ర ఓదెలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అక్కడి నుంచి శాంతినగర్ వద్ద సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అ ర్పించారు. గౌడ సంఘం సభ్యులంతా ఐక్యంగా ఉండి డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని నినాదం చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేరుకుంది. జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడ్, జిల్లా అధ్యక్షులు వేగోలం శంకర్ గౌడ్, బండారి లక్ష్మణ్, జక్కం విష్ణు వర్ధన్, గడ్డం అనిల్, మహిళా గౌడ నాయకులు, గౌడ కులస్తులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

**ఆత్మగౌరవ యాత్రకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం**

పెద్దపల్లికి చేరుక ఉన్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం మలివిడత కల్లు గీత కార్మికుల ఆత్మగౌరవ యాత్రకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. గౌడ కులస్తులను సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, కాంగ్రెస్ పక్షాన వారికి అండగా నిలిచి పోరాడుతామని అన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# గ్యాస్ ధర పెంపుపై సిపిఐ పార్టీ వినూత్న నిరసన

**-- పేదలకు గుదిబండగా తయారైన మోడీ సర్కార్ ను గద్దె దించాలి**

**-- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**




ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొడం స్వామి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. పెంచిన వంట గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుండి గ్యాస్ సిలిండర్ తో ర్యాలీ తీసి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హజరై మాట్లాడుతూ.... పెంచిన వంట గ్యాస్ ధర తగ్గించాలని, 500 లకే సిలిండర్ ఇవ్వాలని, మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్యాస్ ధరలు ఇలాగే పెంచుతూ పోతే సిలిండర్లను బొంద పెట్టక తప్పదు అని అన్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని, గ్యాస్, డిజీల్ ధరలను పెంచారని బ్యారెల్ ధర 82 డాలర్లకు తగ్గినా ధరలను తగ్గించడం లేదని విమర్శించారు. దీంతో రవాణా చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువులు సామాన్యులు కొనలేని పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో 410 ఉన్న సిలిండర్ ధరలను 9 ఏళ్ళ బిజెపి పాలనలో 1200 కు పెంచారని, మోడీ పాలనలో 735 పెరిగిందని విమర్శించారు. భారం మోయలేక కట్టెల పోయ్యి వైపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు 12 లక్షల కోట్లు మాఫీ చేసిన నరేంద్ర మోదీ మోడీ రైతులకు ఉచిత కరెంటు, సబ్సిడీపై బియ్యం, వృద్ధులకు పింఛన్లు వద్దు అంటున్నారని విమర్శించారు. పిల్లల పాలపై నిత్యావసర సరుకులపై బడి పిల్లల పెన్సిల్, రబ్బరు పై జీఎస్టి మోపారన్నారు. గొప్పగా అభివృద్ధి చెందామని గ్లోబెల్ ప్రచారం చేస్తున్నారని ఆకలి సూచీలో ప్రపంచంలో మనది 107వ స్థానమని సిగ్గుప డాలన్నారు. పేదలను దోచి దేశ సంపద పెద్దలకు దోచిపెడుతున్నారని, ఆదాని యే ఇందుకు రుజువన్నారు. ప్రజల కష్టాలు పట్టించుకోకుండా మతం పేరుతో ప్రజలను మభ్య పెడుతు న్నారని, నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు నాయకులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోడెం స్వామి, సహయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రగిరి ఉదయ్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు సూత్రాల స్వామి, సమ్మెట నాగేందర్, రంగు శంకర్, పల్లె రాకేష్, తుమ్మల సదయ్య, పసెట్ల సది, శ్రవణ్, మహేష్, రోహిత్, అనిల్, పల్లె గట్టయ్య, తుమ్మల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సి.ప్రభాకర్ ఆశయాలకు అనుగుణంగా గ్రంథాలయ నిర్మాణం

కోరుట్ల, ప్రభాతవార్త



కమ్యూనిస్టు నేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చిలువేరి ప్రభాకర్ ఆశయాలకు అనుగుణంగా గ్రంథాలయ నిర్మాణం చేపట్టామని సి.ప్రభాకర్ గ్రంథాలయ అధ్యక్షుడు చెన్న విశ్వనాథం అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో కమిటీ సర్వసభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతీ, యువకులకు ఇతర పరీక్షలకు కసరత్తు సిద్ధం కావడానికి మంచి అవకాశం కల్పిస్తున్నామన్నారు. గత 25సంవత్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థ సేవలు అందిస్తున్నామని, అన్ని దిన పత్రికలు, వారపత్రికలు, పోటీపరీక్షలకు అన్ని రకాల పుస్తకాలు ఉచితంగా తెప్పించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు సుతారి రాములు, రాస భూమయ్య, రాడం అశోక్, రాచకొండ పెద్దదేవయ్య, రాజు, శ్రీనివాస్, ముక్రం, భూమేశ్వర్, భూమానందం, రవి, నరేష్, గంగాధర్, దీప తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రికలు, పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని కోదండ రామాలయం నూతన దేవాలయ మూర్తి ధ్వజ స్తంభ స్థాపన ఆహ్వాన పత్రికలు, పోస్టర్‌ను సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి వొద్ది తిరుమల తిరుపతి, వార్డు సభ్యులు చిలువేరి నరేష్, వీరగోని సారయ్య, కాసిపేట అయిలమ్మ మధునయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్, గ్రామస్తులు గాదనవేన కుమార్, చిలువేరి న ర్సయ్య, చిలువేరి ధర్మయ్య, గుర్రాల పోషాలు, కనవేన రవి, కంపా మోహన్, దామరకొండ బుచ్చయ్య, బర్ల బుచ్చయ్య, కిలిశెట్టి రమేష్, కిలిశెట్టి సదానందం, రామగిరి రాజబాబు, బత్తిని ధనుంజయ్, బర్ల సదానందం, అగ్గిమళ్ల కొమురయ్య తదితరులున్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలోనే కళాకారులకు గుర్తింపు

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం లోనే కళాకారులకు గుర్తింపు లభించిందని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో గత రోజుల నుండి చిరుతల రామాయణం కొనసాగి ఆదివారం రాత్రి ముగింపు జరుగగా కళాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా ఎంపిపి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డిలు హజరై ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి పంపిన మెమొంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించిందని, కళాకారులంతా గ్రామాల్లో ముందుకు వచ్చి మంచిని గ్రహించి చెడును వదిలివేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్య, కాంతాల రాజిరెడ్డి, రాఘవ రెడ్డి, సదాశివ రెడ్డి, కోటేశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



ము త్తారం మండలం లోని మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని అడిషనల్ కలె క్టర్ వి. లక్ష్మినారాయణకు చిలివేరి లక్ష్మణ్ సోమ వారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో పంచాయతీ భవనం లేక గత 11 సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన అదనపు కలెక్టర్‌ను కోరారు.




## కొనసాగుతున్న బ్రహోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శనగర్‌లోని శ్రీఅష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో చతుర్ధశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహోత్సవాలు కొనసాగుతున్నాయి, ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు సముద్రాల శ్రీరామాచార్యుల వైధిక నిర్వాహణలో నిత్యారాధన, నిత్యోపాసనమూర్తి, మంత్ర హోమం, సువర్ణ పుష్పార్చన, చతుస్థానార్చన, తోరణ బలి, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ క్షుడు బూరుగు రామస్వామిగౌడ్, అర్చకులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు, వంశీకృష్ణచార్యులు, రామకృష్ణమాచారి, శ్రీనివాసచారి, రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని భారత మహిళ జాతీయ సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు యెన్నం రాధ మాట్లాడుతూ 4వందలు ఉన్న సిలేండర్ ధరను 12వందలకు పెంచడం వల్ల సామాన్య ప్రజలకు పెనుబారం పడుతుందన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వెంటనే అత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు నుగూరి సుశీల, మంచికట్ల విజయ, అంజమ్మ, రాచకొండ లక్ష్మీ, బంగారు లక్ష్మీ, సుతారి గంగక్క, మాధవి, సువర్ణ, సీపీఐ నాయకులు సుతారి రాములు, చాంద్‌పాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్‌లో ముందస్తు హోలీ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం ఒకరికొకరు రంగు జల్లుకుంటూ ఆనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజమణి, రేణుక, భూలక్ష్మి, శారద, కీర్తన, ఉషా, రేఖ, గౌతమీ తదితరులున్నారు.

జగిత్యాల వార్త

# పొలాసలో ఘనంగా పంచకుండాత్మక హోమం

## భక్తులతో కిక్కిరిసిన లలితమాత ఆలయం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో సోమవారం పంచకుండాత్మక హోమం రుత్వికులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. శ్రీలలిత మాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు రెండవ రోజు నవకలశ స్నాపనం, ద్వారతోరణం, ధ్వజ, కుంభారాధన, బధ్రమండలార్చన, చతుషష్టి కలశన్న పనం, నిత్య పూర్ణహుతి, మహిళలచే శ్రీ లలితా సహస్ర పారాయణం, బలిహారణం, ఉదయం ట్రస్టీలచే, సాయంత్రం భక్తులచే హోమం నిర్వహించారు. కార్యక్రమాలు జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతి, వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశిక ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితులు తిగుళ్ల విషు శర్మ రూత్వికులు హోమం నిర్వహించారు. అమ్మను మించిన దైవమున్నదా ఆత్మను మించిన అర్ధమున్నాదా జగమే పలికే శాశ్వత సత్యమిదే అందరిని కాపాడే అమ్మ ఒక్కతే లలితమాత ఒక్కతే అంటూ భక్తులు సుహాసినిలు లలితా మాతను వేడుకుంటూ భజనలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉటూరి శ్రీనాథ్, గంప రాము, పాంపట్టి రవీంధర్, పాంపట్టి నాగేంధర్, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, సత్తయ్య, బండారి లక్ష్మి నారాయణ, బూస గంగారాం, సారంగాపూర్ మాజీ ఎంపిపి కాలగిరి బాపురెడ్డి, పెద్ది అశ్విని, ఉటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, మార కైలాసం, రాజేశం, హరిప్రియ, శైలజ, శ్రీనివాస్, శివప్రసాద్, సత్యనారాయణ, కైలాసంలతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా సీపతి రమేష్ పటేల్ నియామకం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో బిసి నాయకుల సమావేశం ఎంపి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా బీర్‌పూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన సీపతి రమేష్ పటేల్ కోమన్‌పల్లి సర్పంచిగా, జిల్లో సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా, అమృత సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, వివిధ సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు, బిసి ఉద్యమాల్లో పాల్గొన్నందుకు సీపతి రమేష్‌ను బిసి సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షుడుగా నియమించడం జరిగింది. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ సూచన, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ సూచన మేరకు సీపతి రమేష్‌ను జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ వీరిని నియమించడం జరిగింది. వీరి నియామకం తక్షణమే అమల్లోకి వచ్చునని రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ తెలియజేశారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ రిటైర్డ్ టీచర్ మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంగళ భరత్ ప్రకాష్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి భరత్ ప్రకాష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు రాజశేఖర్, అమర్, కుమార్తె, భార్య ఉన్నారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, తోట నరేష్, రఘువీర్ గౌడ్ తదితరులున్నారు.

## బ్లూబెల్స్‌లో ముందస్తు హోళీ వేడుకలు

*కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :*




కరీంనగర్‌లోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి వేడుకలను ప్రారంభించి హోళీ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు సహజమైన రంగులతో పండుగ జరుపుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హానికర రసాయనాలు కలిపిన రంగులు వాడటం వల్ల అనేక చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయన్నారు. అనంతరం చిన్నారులకు రంగులు పూసి వారితో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బిజెపి యూత్ శక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల అసెంబ్లీ పరిధిలో గల బూత్ శక్తి కరణ్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ శక్తి కరణ్ కోసం అసెంబ్లీ వ్యాప్తంగా అనుసరించాల్సినటువంటి విధానాల గురించి ఆయా కార్యకర్తలకు, నాయకులకు వివరించారు. ప్రతి బూత్‌లో విస్తారకులను నియమించుకొని లబ్దిదారులతో నేరుగా మాట్లాడే విధానాన్ని పెంపొందించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, అసెంబ్లీ విస్తారక్ భూమి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, నాయకులు భోగ శ్రావణి, పన్నాల తిరుపతిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో హోళీ సంబురాలు

*కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :*

కరీంనగర్‌లోని పారమిత లర్నర్స్ ఉన్నత పాఠశాలలో హోళీ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులందరూ




ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలో అలరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎలాంటి కెమికల్స్ లేకుండా ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన రంగులతో హోళీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హోళీ పండుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, ఉపాధ్యాయులు జి.నాగరాజు, సుభాష్, గోలి సుధాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్నా

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిలుకమారి శ్రీహరి (34)కు అనారోగ్య దృష్ట్యా అతని ఎడుమ కాలు తొలగించగా, చికిత్స చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సామాజిక సేవకుడు చౌటపల్లి తిరుపతి సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సాయం అభ్యర్థించగా, విషయం తెలుసుకున్న ముంబైకి చెందిన పుట్టపాక నరేష్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి చికిత్సకు అయ్యే ఖర్చు రూ.80 వేలు తగ్గించారు. అలాగే ముంబైకి చెందిన ఆసం ఆనంద్ బందు మిత్రు ద్వారా సేకరించిన రూ.18200/-, కూరపాటి నరేష్ మిత్రబృందం రూ.5606/- పంపించగా సోమవారం చిలకమారి శ్రీహరి కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే దాతలు స్పందించి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి ఆర్థికంగా సహకరించాలని ఈ సందర్భంగా చౌటపెల్లి తిరుపతి కోరారు. ఆర్థిక సహాయం అందించిన వారికి శ్రీహరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి రఘునందన్, అంకం రవి, అంకం సతీష్, సామల వీరస్వామి, ఎనగందుల సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఎస్‌యులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :*




శాతవాహన విశ్వవిద్యాలయం కరీంనగర్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌యూ ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేశం, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, సభాధ్యక్షులుగా డా.ఎ.జయంతిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను ధైర్యంగా అతివలు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు వివిధ పోరాటాల్లో మహిళల పాత్రను వివరించారు. మహిళలు అవమానాలకు కృంగిపోవద్దని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అనేక రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అనంతరం యూనివర్సిటీలో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలను వర్సిటీ ఉపకులపతి, రిజిస్ట్రార్‌లు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ - ప్రభాతవార్త



అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు ప్రతిభ కనభర్చి బంగారు వెండి పతకాలు సాధించారని శిక్షకులు కావేటి సమ్మయ్య తెలిపారు. ఆదివారం హన్మకొండ జిల్లా పరకాలలోని మయూరి గార్డెన్స్ లో నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే పోటీల్లో కటా, కుమితి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చిన మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారని ఆయన తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో కే.అశ్వినిబాబు,పి.అభిరాం, ఎం.మణిదీప్, బ్లాక్‌బెల్టు సీనియర్స్ లో కుమితి బాలికల విబాగంలో మెట్టు హాసిని ప్రథమ స్థానం సాధించి మిగిలిన ప్రథమస్థానం సాధించిన వారితో పోటీపడి గ్రాండ్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుందని ఆయన తెలిపారు. పతకాలు సాదించిన ఎక్లాస్పూర్ గ్రామ బాలికలు చాందిని, సిందూజ, మోహనశ్రీ, హర్షిత, సాగరిక, ఆరాద్య ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాణిలక్ష్మిబాయి స్వీయ కరాటే రక్షణలో బాగంగా నెలరోజులు శిక్షణ పొందిన వారని ఆయన తెలిపారు. పతకాలు సాధించిన వారిని జపాన్‌షిటోరియా కరాటే రాష్ట్ర అద్యక్షుడు పాపయ్య, ఆర్గనైజర్ మాడ సంపత్, జిల్లా కార్యదర్శి కావేటి సమ్మయ్య అబినందించారు.

## నందగిరి జగదీశ్వరాచారికి విశిష్ట సేవ నంది పురస్కారం

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ దివ్యాంగుల పట్టభద్రుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగిరి జగదీశ్వర చారి కి విశిష్ఠ సేవా నంది పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన వాసవి క్లబ్ సూపర్ స్టార్ విద్యాధరపురం విజయవాడ మహిళా వాకర్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న దివ్యాంగులను గుర్తించి విశిష్ఠ సేవ నంది పురస్కారం 2023 కు ప్రకటించడం జరిగిందన్నారు. తెలంగాణ దివ్యాంగుల పట్టబద్రుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగిరి జగదీశ్వర చారి దివ్యాంగుల హక్కులు, అవకాశాల కోసం అనేక పోరాటాలు చేస్తూ దివ్యాంగుల వివాహ పరిచయ వేదికల నిర్వహణ, కరోన సమయంలో దివ్యాంగులకు నిత్యవసర వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలతో పాటు నిరుపేద రోగులకు వైద్యఖర్చులకు ఆర్థిక చేయూత, అందంపజేసేటటువంటి మరెన్నో సేవలను గుర్తించి విజయవాడలోని కన్యక పరమేశ్వరి సత్రం హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షురాలు సానుగంటి లలితారాణి, వాకర్స్ క్లబ్ సభ్యులు శారద, ప్రకాష్, వేణుశెట్టి జగదీవ్వరయ్య, ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ చేతుల మీదుగా విశిష్ట సేవా నంది పురస్కారం 2023 అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో సేవలు అందిస్తామని జగదీశ్వరచారి తెలిపారు. గ్రామానికి చెందిన నందగిరి జగదీశ్వరచారి కి విశిష్ట సేవానంది పురస్కారం అందుకోవడం పట్ల గ్రామ సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నందగిరి కనకలక్ష్మి రవీంద్రచారి, పలువురు నాయకులు అభినందించారు.

## బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

-బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో బిజెపి బూత్ సుశక్తి కిరణ్ అభియాన్, భారత రాష్ట్రపతి ప్రసంగ కార్యక్రమాల కోరుట్ల నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఇంచార్జి శేఖర్ మాట్లాడుతూ కార్యక్రమాల ఆంశాలపై దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేసి బిజెపి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, నాయకులు మిట్టపల్లి సాయికుమార్, గుంటుక సదాశివ్, సురభి నవీన్, జెఎన్ సునీత వెంకట్, బిజెవైఎం నాయకులు దొనికెల నవీన్, తుకారాం గౌడ్, ముద్దం సత్యనారాయణ్‌గౌడ్, కుడుకుల రఘు, శేఖర్, పీసు నర్సయ్య, తిరుమల వాసు, సుంకెట విజయ్, బొడ్ల నరేష్‌లు పాల్గొన్నారు.

## అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :



కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ భవన్‌లో సోమవారం అమ్ము స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధికార ప్రతినిధి పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ఆదర్శంగా నిలుస్తున్న మహిళామణులకు సన్మానం చేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన డాక్టర్ పీత్రికి నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుజాత రెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ హోదాల్లో ఉన్న వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జయశ్రీ, సుంకపాక స్వప్న, మహిళా పోలీస్‌స్టేషన్ కౌన్సిలింగ్ సభ్యులు స్వరూప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షున్ని పరామర్శించిన మంథని ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించారు. మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సోదరుడు శైలేందర్‌సింగ్ గుండెపోటుతో మరణించగా, ఆయన చిత్ర పటానికిఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్‌ను, ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. శైలేందర్ సింగ్ ఎటువంటి కలంకం లేకుండా నిజాయితీగా ఆదర్శవంతమైన జీవితం గడిపారని, వారి మరణం తీరని లోటని, కాకపోతే వారి మధుర స్మృతులు మనతోపాటు ఉన్నాయని, తాను ఆయనను కలిసి తక్కువ సార్లే అయినా వారితో అనుబంధం విడదీయలేనిదని గుర్తు చేసుకుంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విచారం వ్యక్తం చేశారు.

## పురోహితులు సంతోష్‌శాస్త్రికి వీరశైవ వైదిక పురోహిత శర్మ అవార్డు అందజేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో సివి రామన్ అకాడమీ సంస్కృతిగా సేవా సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్వర్యంలో నిర్వహించిన సువర్ణ కంకణ ధారణ సాహిత్య ఉగాది సంబురాల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మార్కండేయ ఆలయ పురోహితులు బుక్క మఠం సంతోష్‌శాస్త్రికి వీరశైవ వైదిక పురోహిత శర్మ అనే అవార్డును సినీహీరో సుమన్, ప్రముఖుల చేతుల మీదుగా ఆదివారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం సభ్యులు, పలువురు పట్టణ వాసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రలో రేవంత్‌రెడ్డితో పాల్గొన్న షేర్ నర్సారెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

టిపిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో



యాత్రలో భాగండగా ఈనెల 05,06న వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి రైతు నాయకులతో కలిసి రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమ అయిన మూసివేసిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పునరుద్దరించడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జగిత్యాల జిల్లాలో త్వరలో చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని సందర్శించాలని రేవంత్‌రెడ్డిని కోరగా తప్పకుండా పరిశిలిస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, తెలంగాణ రైతు ఐక్య వేదిక నాయకులు న్యావనంది లింగారెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఏనుగు రమేష్‌రెడ్డి, కాటిపెల్లి నాగేశ్వర్‌రెడ్డి, వంగ ఆశోక్‌యా తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సేవా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పోస్టాఫీస్‌లో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎ.మోహన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పెద్దపల్లి సబ్ డివిజన్‌లోని 89 పోస్టాఫీసుల ద్వారా ఖాతాలు తీసినట్లు తెలిపారు. ఇందులో గరిష్టంగా పిపి కాలనీ పోస్టాఫీస్‌లో828 ఖాతాలు తీశామని తెలిపారు. హైదరాబాద్ రీజియన్ 58 సబ్ డివిజన్‌లలో పెద్దపల్లి 4వ స్థానంలో నిలిచిందిన తెలిపారు. రాష్ట్రంలోని 17 పోస్టల్ డివిజన్‌లలో పెద్దపల్లి డివిజన్ 5వ స్థానంలో నిలిచిందని తెలిపారు. హైదరాబాద్ పోస్టల్ రీజియన్ తెలంగాణ సర్కిల్ మొత్తం 114061 పోస్టల్ ఖాతాలను ప్రారంభించగా, అఖిల భారత స్థాయిలో 47 పోస్టర్ రీజియన్‌లలో 4వ స్థానంలో నిలిచిందని, పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా తపాలా ఖాతాలను తీసుకువచ్చని తెలిపారు.

# బెదిరింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరం

**- ఎస్సీ ఎస్టీ బిసిలే కాంగ్రెస్‌కు బలం**

**- బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు**

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బెదిరింపు రాజకీయాలకు దూరంగా ఉంటుందని ఇలాంటి బెదిరింపు రాజకీయాలు చేయటం బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలే బలంగా ముందుకు సాగుతుందని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేలు ్పల రాజు అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీలో సఖ్యత లేకుండా ఎంపిపి తన భర్తతో కలసి వారి నాయకత్వంపైన బహిరంగంగా ఆరోపణలు దానికి కాంగ్రెస్ పార్టీకి ఏం సంబందం ఉంటుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పారీ ్ట నాయకులతోనే తమకు ప్రాణహాని ఉందని ఎంపిపి దంపతులు పత్రికాముఖంగా చెప ్పటం ఆపార్టీ నాయకత్వానికి సిగ్గుచేటన్నారు. రామగిరి మండల బిఆర్ఎస్ నాయకులు ఎంపిపి దంపతులపైన మాట్లాడే ధైర్యంలేకుండా తమ నాయకుడు శ్రీధర్‌బాబును విమర్శించటం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న వ్యవహారాలకు తమ నాయకునికి గాని కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం ఉంటుంద న్నారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల అరాచకాలు బెదిరింపులు రోజురోజుకు పెరిగి పోతు న్నాయని ఆయన తెలిపారు. బహుజన వాదాన్ని వాడుకుంటూ బహుజన ప్రజా ప్రతినిధులనే అనగ దొక్కే ప్రయత్నం బిఆర్ఎస్ నాయ కత్వం చేస్తుందని దీనిని నియోజక వర్గం ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మరోసారి తమ నాయకుని గురించి మాట్లాడితే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి తోకల మల్లేశ్, యూత్‌కాం గ్రెస్ టౌన్ అద్యక్షుడు పెంటరి రాజు, బిసిసెల్ అద్యక్షుడు బండారి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మంథని సురేశ్, లైశెట్టి రాజు, గాజుల నిఖిల్, పొనగంటి నరేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## పార్ట్‌టైం ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



పార్ట్‌టైం ఉపాధ్యాయులకు న్యాయం చేసేవిధంగా చూడాలని కోరుతూ పార్ట్‌టైం ఉపాధ్యాయుల యూనియన్ అద్యక్షుడు పున్నం సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాలనుండి వివిధ గురుకుల పాఠశాలల్లో పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రతలేదన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి పనికి తగ్గ వేతనం అందించేలా చూడాలని వారు కోరారు. దీనిపైన సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైం ఉపాధ్యాయులు సురేశ్, నరసింహులు, లింగయ్య, రాజేశ్, సంతోష్‌కుమార్, రవిందర్ ఉన్నారు.

## 17వ బెటాలియంలో మహిళ దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాయంలో కమాండెంట్ సుబ్రమణ్యం అధ్వర్యంలో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు సాధించిన సామాజిక, అర్దిక, సాంస్కృతిక రాజకీయ విజయాలను గుర్తుగా ప్రపంచం అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకొవడం జరుగుతుందని అని తెలిపారు. పక్షపాతం అసమానతలను రూపుమాపడానికి సమసమాజాన్ని సృష్టించడానికి అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వరకు వాహనాల తనిఖీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాలతో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి అర్ధరాత్రి 2గంటల వరకు వాహనాల తనిఖీ చేపటా ్టరు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించడంతోపాటు బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు. సరైన నెంబర్ ప్లేట్, రాంగ్ పార్కింగ్, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాదారులకు జరిమానాలు విధించారు. పెండింగ్ ఈ చలాన్స్‌లను వాహనదారులతో కట్టించారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో టూటౌన్ సిఐ 2 అఫ్జలోద్దిన్, ఎస్ఐలు శ్యాంపటేల్, కళాధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్‌పిపి పోస్టరు అవిష్కరించిన మంత్రి కేటిఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన వచ్చిన మంత్రి కేటిఆర్ పిడియాట్రిక్ అకాడమి పోస్టర్‌ను మంత్రి కేటిఆర్ అవిష్కరించారు. మంత్రి కేటిఆర్ సమక్షంలో ప్రపంచ స్థూలకాయ దినోత్సవం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. స్థూలకాయ సమస్యను జయించడానికి అందరూ5-2-1-0సూత్రం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిపి అకాడామి అద్యక్షుడు మురళీదర్ రావు, ప్రసాద్ రావు, జనరల్ సెక్రటరీ సురేందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కొండపల్కల సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండపల్కల సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండపల్కల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామసర్పంచ్ వంశీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రజలు కంటిచూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజల కోసం ప్రతిపల్లెల్లో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కంటివెలుగు ఏప్రిల్ 4వరకు గ్రామంలో కొనసాగుతుందని గ్రామంలో ప్రతిఒక్కరు కంటిచూపు సమస్యలున్నవారు కంటివెలుగు కార్యక్రమంలో వైద్యపరీక్షలు చేపించుకోవాలని సూచించారు. గ్రామంలో 181మందికి వైద్యపరీక్షలు నిర్వహించి 70మందికి కంటిఅద్దాలు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. మరో 31మందికి కంటి అద్దాలు అందించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. అనంతరం గ్రామసర్పంచ్ కంటి వృాద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ కడారి ప్రభాకర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, గోస్కుల స్వామి, దాసరి రాజ్‌కుమార్, దాసరి శ్రీనివాస్, వార్డు సభ్యులు దూలం తిరుపతి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ అధికారుల సన్మానం

మంథని - ప్రభాతవార్త



మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రతిరోజు 6గురు మహిళా ప్రయాణికులను సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా సోమవారం డిఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్‌టిఐ ఏంజల్ ఆధ్వర్యంలో 6గురు మహిళా ప్రయాణికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ కంట్రోలర్ కెఆర్ రెడ్డి, ఎస్‌డిఐ గోపాల్, బికె స్వామి, గణేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఒకరు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్, వరంగల్ ప్రధాన రహదారిపై బైకును ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో సుదగోని శ్రీనివాస్(46)అనే రైతు మృతి చెందినట్లు సోమవారం సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంజర్ల గ్రామానికి చెందిన సుధగోని శ్రీనివాస్ అనే రైతు పొలం పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి బైక్ పై వెళ్తుండగా కరీంనగర్, వరంగల్ ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతున్న సమయంలో వరంగల్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న సిరిసిల్ల ఆర్టీసీ డిపో బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం అతివేగంతో నడిపి బైక్ ను ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య రమ్య, కూతురు సంజన, కొడుకు సిద్దు ఉన్నారు.

# సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- చేసిన పనులకు బిల్లులు రాక మానసిక ఆందోళనలో సర్పంచ్‌లు**
**- నిధుల్లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన**
**- గ్రామ పంచాయతీ నెలవారీగా నిధులు ఇవ్వాలి**
**- ప్రజావాణిలో బతికెపల్లి సర్పంచ్ శోభారాణి కలెక్టర్‌కు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల పట్ల చిన్న చూపు చూస్తుందని,అలాగే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని,వెంటనే నిధులు విడుదల చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు,పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషను కోరారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ శోభారాణి సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం సర్పంచ్ శోభారాణి మాట్లాడుతూ గత ఏప్రిల్, సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్, ఈ ఏడాది జనవరి,ఫిబ్రవరీ నెలలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.గ్రామాల్లో అప్పుచేసి సర్పంచులు అభివృద్ధి పనులు చేస్తే 7 నెలలు గడుస్తున్నా బిల్లులు (చెక్కులు) ట్రెజరీల్లో పాస్ కాకపోవడంతో మనస్తాపానికి గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు,ట్రాక్టర్ కిస్తులు,ఇతర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విధిలేని పరిస్థితుల్లో సర్పంచులు స్వంతంగా ఖర్చులు పెట్టుకుంటున్నామని,చేసిన పనులకు నెలల తరబడి బిల్లులు రాక చేసిన అప్పులు పెరిగి సర్పంచులకు తలకు మించిన భారంగా మారిందని శోభారాణి కలెక్టర్‌కు వివరించారు.బిల్లులు రాక,జిపిల్లో నిధులు లేక ప్రజలకు సమాధానం చెప్పుకోలేక సతమతమవుతూ కొన్ని చోట్ల సర్పంచ్‌లు దినసరి కూలీలుగా మారారని ఇంతకంటే ఘోరం ఏముంటదని శోభారాణి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను నెల నెల విడుదల చేసి గ్రామాలాభివృద్ధికి సహకరించాలని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన చెక్కులు ట్రెజరీల్లో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శోభారాణి జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషను కోరారు.

# ఓటును నమ్ముకోండి... ఓటును అమ్ముకోకండి

**- బీసీ సంక్షేమ సమితి ఏ పార్టీకి అనుకూలం కాదు... వ్యతిరేకం కాదు**
**- తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు గజవెల్లి మధుసూదన్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** దేశంలోని బిసి వర్గం ప్రజలందరూ ఓటును నమ్ముకుని రానున్న సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకుని బిసి వర్గం ప్రజలకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు గజవెల్లి మధుసూదన్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో బిసి సంక్షేమ సమతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... బిసి సంక్షేమ సమితి ఏ పార్టీకి అనుకూలం కాదని, వ్యతిరేకం కాదని ఆయన అన్నారు. దేశంలో 66 శాతం ఉన్న బిసిలను స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినా కూడా నాలుగు శాతం ఉన్న అగ్రవర్ణ కులాల వారు ఎన్నికలలో పోటీ చేస్తూ బిసిలను అణగదొక్కుతున్నారని ఇకనైనా బిసి వర్గ ప్రజలు మేల్కోని ఎన్నికలలో ఓటు అనే అయుధాన్ని సక్రమంగా వినియోగించుకుని రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటి వరకు బిసి సంక్షేమ శాఖను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇద్దరూ కూడా బిసిలు అయి ఉండి కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడంతో అంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం బిసిల సంక్షేమం కోసం కేవలం 2000 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించి బిసిలకు అన్యాయం చేసిందని ఆ నిధులు భారతదేశంలోని 66 శాతం బిసి ప్రజలకు ఏ కోశాన సరిపోవని వారి దారిలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా బిసిలకు అన్యాయం చేస్తుందని, ఇకనైనా బిసి వర్గం ప్రజలు మేల్కొని తమ హక్కుల సాధన కోసం ఓటు అనే ఆయుధాన్ని వినియోగించాలని, రానున్న ఎన్నికల్లో బిసి రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గజవెల్లి మధుసూదన్, జిల్లా అధ్యక్షులు ముంజాల కుమారస్వామి గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సురేఖ సిద్ధిరాం గైక్వాడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బోడపల్లి భాగ్య, హుజురాబాద్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొల్లూరి నీరజ, వీణవంక మండలఅధ్యక్షులు జంగిలి తిరుపతి యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు బి. సతీష్ గౌడ్, జమ్మికుంట మండల అధ్యక్షులు పెరుగు శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి చుక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఐఎస్ఎస్, ఐఈఎస్ ట్రైనింగ్ ఆఫీసర్స్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఆరు రోజుల పర్యట నిమిత్తం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌లో బస చేస్తున్న ట్రైనింగ్ ఐఎస్ఎస్,ఐఈఎస్‌లు సోమవారం సూల్తాన్‌పూర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో బోధిస్తున్న విధానం, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని వాటిని పరిశీలంచారు. విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ క్లాసులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని కంప్యూటర్ లాబ్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న కిచెన్ గార్డెన్ పాఠశాలలో పరిశుభ్రత పచ్చదనంపై అడిగి తెలుసుకుని స్వచ్ఛ పురస్కార్ వచ్చినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యతో పాటు విద్యార్థులు క్రీడాల్లో రాణిస్తున్న తీరు హోలీ పండుగ ప్రత్యేకతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్స్ హర్షదు, అనుకుమారి, రాధిక గోయల్, అక్షిత, గోయింగ్ అక్షిత, ఆరోరా, హన్షిక, బోజ్పురిలతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## కన్నుల పండుగగా మహిళా ప్రతిభోత్సవాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సారథ్యంలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా ప్రతిభోత్సవాలు కన్నుల పండుగగా సాగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిభోత్సవాల్లో భాగంగా సోమవారం మార్కండేయకాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మహిళా మణులకు పాటల పోటీలు, నృత్య పోటీలు, కోలాట పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో 4 సంవత్సరాలుగా విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. మహిళా మణుల ఆర్థికాభివృద్ధే నా ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో నిర్వహకులు మూల విజయారెడ్డి, ఈదునూరి పద్మ, తానిపర్తి విజయలక్ష్మి, తోస్నీం భాను, జనగామ కవిత సరోజిని, బాదె అంజలీ దేవీ, శాంత లక్ష్మి, జెట్టి జ్యోతి, సరితా, లక్ష్మి, కల్వచర్ల క్రిష్ణవేణి, అమరేందర్, సర్వేష్, మేజిక్ రాజా తదితరులున్నారు.



## కరీంనగర్‌లో మార్చి 8న ఆరోగ్య మహిళా పథకం ప్రారంభం

**- మహిళల ఆరోగ్యం కోసం సమగ్ర వైద్య పరీక్షలకు ప్రభుత్వ నిర్ణయం**
**- మంత్రి గంగుల కమలాకర్**





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా సమగ్ర వైద్య పరీక్షలు ప్రభుత్వం నిర్వహించనున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. కరీంనగర్ పట్టణంలో ఆరోగ్య మహిళా పథకాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మార్చి 8న లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. సోమవారం కరీంనగర్ రెస్ట్ హౌజ్‌లో జిల్లా కలెక్టర్, వైద్య అధికారులతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ఆరోగ్య మహిళ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలు వ్యాధుల బారిన పడకుండా వారికి ముందస్తుగా తగిన చికిత్స అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కరీంనగర్ పట్టణంలోని బుట్ట రాజారాం కాలనీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి హరీష్‌రావు ఆరోగ్య మహిళా కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో, ఎంసిహెచ్‌లో పలు అభివృద్ధి పనులను మంత్రి హరీష్‌రావు ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, మైక్రో న్యూట్రీషన్ల లోపం, యుటిప్ ట్రాక్ అండ్ పెల్విక్ వ్యాధులు, మోనోపాజ్ సమస్యలు, పిసిఓడి, బహిష్టు సమస్యలు, కుటుంబ నియంత్రణ, బిపి, షుగర్‌లతో పాటు వివిధ రకాల 57 టెస్టులు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, జి.వి.శ్యాంప్రసాద్ లాల్, జడ్పీ సిఈఓ ప్రియాంక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జువేరియా, కరీంనగర్ ఆర్‌డిఓ ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నమాల, ఆర్అండ్‌బి ఈఈ సాంబశిరావు, నగర మేయర్ వై.సునిల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రజనీ ప్రియదర్శినికి వైద్య రత్న అవార్డు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఛైర్మన్ డా.రజనీ ప్రియదర్శిని వైద్య రత్న అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో సోమవారం నిర్వహించిన విశిష్ట మహిళా పురస్కారాలు 2023 కార్యక్రమంలో కరీంనగర్‌లో వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు డా.రజనీ ప్రియదర్శినికి వైద్య రత్న అవార్డును నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు వరుసగా లాప్రోస్కోపీ, ట్యూబెక్టమీ సర్జన్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. రెనే ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, ఆసుపత్రి సిబ్బంది అవార్డు అందుకున్న డా.రజనీ ప్రియదర్శినికి ప్రత్యేక అభినందలు తెలిపారు.



# ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తుంది

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ..
ప్రజలను చైతన్య పరచడమే కాంగ్రెస్ లక్ష్యం
ఈనెల 10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్
రాజకీయాలకు అతీతంగా పాల్గొని హాథ్ సే హాథ్ జోడో విజయవంతం చేయాలి
కేంద్ర,ర్రాష్ట ప్రభుత్వాలు తమ వైఫల్యాలను
కప్పిపుచ్చుకోవడానికి ఒకరిపై ఒకరు విమర్శలు
ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రత్యక్షంగా ర్రాష్టం పరోక్షంగా నిర్వీర్యం చేస్తోంది
ఇటు ర్రాష్టం అటు కేంద్రం ప్రజలను అప్పుల ఉబిలోకి నెట్టాయి
పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికే కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతోపాటు కాంగ్రెస్ ఆవశ్యకతను తెలియజేసేందుకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ ఏ హాథ్ జోడో అభియాన్ చేపట్టారన్నారు. రాష్ట్రంలో 4 కోట్లమందికి రూ.5 లక్షల అప్పులు చేసిందని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంతో పాటు 130 కోట్ల మందికి రూ.150 లక్షల కోట్లు అప్పులు చేసి, ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టాయని, రూ.1.25 లక్షల భారం మెపిందని ఆగ్రహం వ్యక్త చేశారు. సామాన్యులపై పన్నుల భారం రూపంలో కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం పన్నులభారం వేస్తున్నాయని ఎమ్మెల్సీ అన్నారు. గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఉపాధి హామీ పథకానికి కేంద్రం 2022-23లో రూ.98 వేల కోట్లు కేటాయించి, 2023-24లో రూ.72 వేల కోట్లకు కుదించారని, ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ప్రాధాన్యత కల్పించకుండా మెటీరియల్‌కే ఎక్కువ ఖర్చు చేస్తూ, కూలీల హక్కులను కాలరాస్తూ పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో సిలిండర్ ధర పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం భరించింది అని గుర్తు చేశారు. సిలిండర్ ధర పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం భరించకుండ కేంద్రంపై నెట్టి చేతులు దులుపుకుంటుంది అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడా వ్యాపారులకు ఎన్‌పిఎ కింద్ర రూ.12 లక్షల కోట్లు వెసులుబాటు కల్పించిందని, రైతులను రుణ విముక్తులను చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికి రూ.37 వేల వరకే రుణ మాఫీ చేశారని ధ్వజమెత్తారు.

**10న జగిత్యాలలో హాథ్ సే హాథ్ జోడో...:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 10న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో భాగంగా చల్‌గల్ నుండి పాదయాత్ర చేపట్టనున్నారు. చల్‌గల్ నుండి గాంధీనగర్, ఉప్పరిపేట, మంచినీళ్ల బావి, తీన్‌ఖని, టవర్ సర్కిల్, రాంబజార్, మీదుగా కొత్త బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. రాజకీయాలకు అతీతంగా రైతులు, మహిళలు, బలహీన వర్గాల ప్రజలు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టభ్రదుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పిలువునిచ్చారు. బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు రిజర్వాయర్ ఏ విధంగా నిర్లక్ష్యానికి గురైంది. రిజర్వాయర్ తెగిపోవడంతో జరిగిన పంట నష్టం, మత్స్య సంపద నష్టం పరిశీలించనున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమాటాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్, చందా రాధా కిషన్, కోర్టు శ్రీనివాస్, రమేష్, గుండా మధు, మహిపాల్ పాల్గొన్నారు.

# పనికిరాని మాటలు పట్టించుకోకండి లక్ష్యంవైపు దూసుక వెళ్ళండి

- మన ఊరు మనకోచింగ్ అభ్యర్థులకు శ్రీధర్‌బాబు సూచనలు




**మంథని - ప్రభాతవార్త:** మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార పోటీపరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులు చిల్లర రాజకీయాలు చేసేవారి పనికరాని మాటలు పట్టించుకోకుండా లక్ష్యంవైపు దృష్టిసారించి దానిని చేరుకునే విధంగా కృషిచేయాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మన ఊరు మన కోచింగ్ సెంటర్‌లో గ్రూపు పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే పట్టుదల ఉన్నవారు ఆర్థిక భారంతో హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లి కోచింగ్‌లు తీసుకోలేని పరిస్థితులు ఉండటంతో వారికి ఆర్థికంగా ఆదుకోవటానికి గాను అదేవిధంగా హైదరాబాద్ తరహాలో మంచి కోచింగ్‌ను ఇప్పించటానికి పిజెఆర్ కోచింగ్ సెంటర్‌వారి సహకారంతో మంథని నియోజకవర్గంలో మంథని, కాటారంలో మన ఊరు మన కోచింగ్ సెంటర్ ద్వార ఉచితంగా శిక్షణ ఇప్పించటంతో పాటు వారికి విలువైన స్టడీ మెటీరియల్స్ అందించటం జరిగిందన్నారు. ఈ పిజెఆర్ కోచింగ్ సెంటర్ ద్వార దాదాపు 1000 మందికి ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వటం జరుగుతుందన్నారు. గ్రూపు పరీక్షల కన్నాముందు పోలీసు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి వారి ఈవెంట్ స్‌లో కూడ ప్రత్యేక నిపుణులతో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఫలితంగా అనేకమంది ప్రిలిమినరి, ఈవెంట్స్‌లో విజేతలుగా నిలిచి మేయిన్స్‌కు సిద్ధమైనారని ఆయన తెలిపారు. మంథని ప్రాంతం సరస్వతి నిలయంగా మారాలనే తపనతో అనేక విద్యాసంస్థలను తీసుకరావటం జరిగిందన్నారు. త్వరలో మంథని నియోజకవర్గంలోని విద్యార్థులకు వివిధ ఉద్యోగులకు అవసరమైయ్యేవిధంగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని నిర్వహించటానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవటం జరిగిందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను తయారుచేయటం జరిగిందన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని చదువు మనిషికి సంస్కారం నేర్పుతుందన్నారు. రానున్న గ్రూపు 1,2,3,4 పరీక్షలకు అవసరమైయ్యే విధంగా స్టడీమెటీరియల్స్‌ను అందించటం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని వారిని ఉన్నత స్థితిలోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిజెఆర్ సంస్థ నిర్వాహకులు జగదీశ్వర్‌రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సెగ్గెం రాజేశ్, దొడ్డ బాలాజీ, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కౌన్సిలర్ చొప్పకట్ల హన్మంతరావు, మన ఊరు మన కోచింగ్ సెంటర్ నిరా వ్రాహకుడు దుద్దిళ్ల గణపతి, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేశ్, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ మోటర్ల దొంగలు.. బాబోయ్ దొంగలు

- సుద్దాలలో నాలుగు మోటర్లు ఎత్తుకెళ్లిన దొంగలు
- లబోదిబోమంటున్న రైతులు
- మోటర్లు లేక ఎండిపోతున్న వరి పంటలు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఇండ్లలో చొరబడి సొత్తును ఎత్తుకెళ్లుతున్న దొంగలు.. తమ పంథాను మార్చుకొని కరెంట్ మోటర్లను ఎత్తుకెళ్లుతున్నారు. వరుసగా కరెంట్ మోటర్లు ఎత్తుకెళ్లడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కరెంట్ మోటర్లు లేకపోవడంతో వరి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నాలుగు కరెంట్ మోటర్లను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన దొబ్బల దేవయ్య, కుంటెల్లి మల్లయ్య, పల్లి బుచ్చిరాములు, శీలా శ్రీనివాస్‌లకు చెందిన కరెంట్ మోటర్లను వ్యవసాయ బావుల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటనలో దాదాపు 70 వేల విలువగల మోటర్లు దొంగల పాలు అయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు, మూడు రోజులు గ్యాప్ ఇచ్చి దొంగలు మోటర్లు ఎత్తుకెళ్లారని రైతులు చెబుతున్నారు. దొంగతనం విషయం పోలీసులకు తెలిసినప్పటికి, ఇప్పటి వరకు గ్రామానికి రాలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో వ్యవసాయ బావుల మధ్య రైతులు ఉండడం లేదని, గుర్తించిన దొంగలు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి, ఎత్తుకెళ్లిన కరెంట్ మోటర్లను గుర్తించి, తమ పంట పొలాలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

# ఎమ్మెల్సీ కవితకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని తపస్ కలెక్టర్‌కు ఆహ్వానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తపస్ మహిళా దినోత్సవం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక వికేబి ఫంక్షన్ హాల్‌లో జరుపనున్నట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, జిల్లా మహిళా కన్వీనర్ మేనేన నీలిమ, కో కన్వీనర్ శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని నాయకులు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషను కలిసి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం విలువైన అంశాలను నేర్పిస్తుంది

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**కరీంనగర్, ప్రభాతవార్త :** పుస్తక పఠనం విలువైన అంశాలను మనిషికి నేర్పిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సామాజిక వ్యక్తిగా మారడానికి పుస్తక పఠనం తోడ్పడుతుందని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్‌లకు కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ వద్ద మంత్రి గంగుల కమలాకర్ స్వాగతం పలికారు. అనంతరం కరీంనగర్‌లోని జ్యోతిబాపూలే మైదానంలో నిర్వహిస్తున్న కరీంనగర్ పుస్తక మహోత్సవాన్ని ఎమ్మెల్సీ కవిత, మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్‌లు సందర్శించి, పుస్తక ప్రదర్శనలోని స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో వచ్చే మార్పులు, నూతన విషయాలను తెలుసుకోవడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని వారి దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని సూచించారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, సిపి ఎల్.సుబ్బారాయుడు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, నగర మేయర్ సునిల్‌రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుపేద వైద్యానికి ఆర్థిక సహాయం

**- మానవత్వం చాటుకున్న బాబు**



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన దర్శనాల సత్తవ్వ (క్యాన్సర్ వ్యాధి) అనారోగ్యంతో బాధపడుతుండగా ఇదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు లింగంపల్లి బాబు-సత్య దంపతులు సోమవారం ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సత్తవ్వ నిరుపేద కావడంతో వైద్యం చేయించుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో పాటు కుటుంబ పోషణభారంగా మారడంతో విషయాన్ని స్థానిక యువకులు సోషల్ మీడియాలో వైరల్ చేయగా స్పందించిన బాబబు 5 వేలు ఆర్థికసాయం అందించారు. నిరుపేదకు ఆర్థికసాయం అందజేసిన బాబును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర ఎస్ నాయకులు కొంద లక్ష్మణ్, బింగి స్వామి, బిజెపి నాయకులు మ్యాకల మహిపాల

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్‌లో ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజును శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న కేవలం మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతి రోజు మహిలలు గుర్తించబడాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మహిళల అభ్యున్నతికి వారి ఆర్థిక ఎదుగుదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు, పోలీసు శాఖలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. అనతరం మహిళా ఆర్టీసీ ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మురళీకృష్ణ, 7వ వార్డు కౌన్సిలర్ జోగిని శంకర్, డాక్టర్లు దీప్తి, అలేఖ్య, నిఓఇత, స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, మహిళలు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తూ ఊరుకోం

**- డిసిసిబి వైస్‌చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి**



**లక్ష్మణచాంద, ప్రభాతవార్త :** మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని లక్ష్మణచాంద బీఆర్ఎస్ నేతలు సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హెచ్చరించారు. ఆదివారం రాత్రి జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ సమావేశంలో పాల్గొన్న నేతలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. కబ్జా చేసినట్లు నిరూపిస్తే నిరూపించిన వారికే భూములు రాసిస్తానని గతంలోనే ఇంద్రకరణ్‌రెడ్డి సవాల్ విసిరారన్న సంగతి గుర్తుచేశారు. ఆధారాలు లేకుండా అవసర ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుది చెప్తారన్నారు. నిర్మల్ జిల్లా ఏర్పాటుచేయడంతో పాటు మెడికల్ కాలేజీ మంజూరీ చేయించిన ఘనత ఇంద్రకరణ్‌రెడ్డిదేనన్నారు. లక్ష్మణ చాందలో రూ.9.30 కోట్లతో 73 ఆలయాలు మంజూరు చేయడంతో పాటు జిల్లా వ్యాప్తంగా 600 ఆలయాలు మంజూరు చేసిన చరిత్ర అల్లోలదేనని ధీమా వ్యక్తం చేశారు. కనకాపూర్ గ్రామంలో జాతీయ రహదారి అభివృద్ధితో పాటు మండలంలోని వాగుపై చెక్‌డ్యాంలు నిర్మించి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేసిన ఏకైక నాయకుడు ఇంద్రకరణ్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రఘునందన్‌రెడ్డి, అడ్వాల రమేష్, కొరిపెల్లి క్రిష్ణారెడ్డి, ఓస రాజేశ్వర్, సాతం గంగారాం, జహీరుద్దిన్, కొమ్మల మహిపాల్‌రెడ్డి, బూసి మహేష్ తదితరులు ఉన్నారు.

# అభ్యాస గురుకులంలో ఘనంగా హోళీ సంబరాలు




**నిర్మల్, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లాలోని సోన్ మండల కేంద్రంలో గల అభ్యాస గురుకులంలో హోళీ పండుగను ముందస్తుగా హోళీ సంబరాలను అంగరంగ వైభంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లూరి ప్రదీప్‌కుమార్, విద్యార్థులకు హోళీ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్, రజిత, మమత, రాజేంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయాన్నే స్వామివారికి తలనీలాలు సమర్పించి పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చెల్లించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

## ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు...



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్లాస్టిక వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో సంకెపల్లిలో అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల మరియు పలు దుకాణాలను తనిఖీ చేసి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, నగేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడివో



**ముధోల్, ప్రభాతవార్త :** ముధోల్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం రోజు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు ప్రారంభమయ్యాయి. రైతుల సౌకర్యార్థం ఆసరదారి పనులను మూడు కిలోమీటర్ల వరకు చేపట్టనున్నారు. కోరి పోతన్న చేను నుంచి రుమోళ్ల గంగాధర్ చేను వరకు ఉపాధి పథకంలో భాగంగా వ్యవసాయ రహదారి పనులు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. పనులకు హాజరైన ఉపాధి కూలీల హాజరు వివరాలను పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉపాధి కూలీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శిరీష, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సోనీ, మేట్స్, కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వెన్నెల సమాఖ్య ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత, ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలతలను వెన్నెల సమాఖ్య ఆధ్వర్యంలో



ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ శాఖలకు చెందిన మహిళ అధికారిణిలను ఐకెపి వివో ఏలను, అంగన్వాడీ టీచర్లను జెడ్పి చైర్‌పర్సన్, ట్రస్ట్ చైర్‌పర్సన్‌లు సన్మానించారు. అంతకుముందు శ్రీ నాగవెల్లి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మి నరసింహుడిని, కోటిలింగాల పార్వతి కోటేశ్వరస్వామిని ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ చైర్‌పర్సన్ స్నేహలత, జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి, జడ్పిటిసి బి.సుధారాణి, వైఎస్ ఎంపిపి ముస్కు కవిత, ఎంపిటిసి పెద్దూరి హారిక, జిల్లా జాగృతి మహిళ అధ్యక్షు రాలు జమున, ఎపియం చంద్రకళ, సిడిపివో కుసుమ, అంగన్వాడీ సూ పర్వైజర్ ఆండాలు, చల్లూరి రూపరణి, ముగల రాజేశ్వరి, మండల సమైక్య అధ్యక్షురాలు విజయ లక్ష్మి, సుమలత, సత్యవతి, రామ, మమత, ప్రేమలత, ఎంపిడివో సంజీవరావు, చల్లురి రామచంద్రంగౌడ్, పెద్దూరి భరత్, ముగల సత్యం, యేలేటి కృష్ణరెడ్డి, సిసిలు మురళీ, సతీష్, తిరుపతి, హనుమంతు, వివిధ గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబట్ట చుట్టి ఉన్న కుండలను చూసి భయం గుప్పిట్లో జనం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ స్టేజీ సమీపంలోని మిడ్ మానేర్ బ్రిడ్జి రోడ్డు పక్కన నల్లటి బట్ట చుట్టి ఉన్న రెండు కుండలు మంత్రాలు, చేతబడి అనుమానంగా దర్శణం ఇవ్వడం జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు సోమవారం రోజున చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. సైన్స్ టెక్నాలోజీని నమ్ముతున్న ఈ రోజుల్లో మంత్రాలు, చేతబడిని ఎవరైనా నమ్ముతారా అని అంటే ఈ కుండల దృశ్యాలను చూసిన పలువురు అవుననే అంటున్నారు. అటు వైపు వ్యవసాయ పంట పొలాలకు వెళ్ళే రైతులు సైతం నల్లబట్ట చుట్టిన కుండలను చూసి వణికిపోతున్నారు. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో ఇదే విధంగా చేతబడి, మంత్రాల్ని తలపించే విధమైన భయంకర వస్తువుల్ని దారిలో ఉంచడం వలన ప్రజలు భయపడుతున్నట్లు, కుండలో ఏమి ఉన్నదో అని ఆందోళన చెందుతున్నారు.

## బచ్‌పన్ పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని బచ్‌పన్ పాఠశాలలో సోమవారం హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు రంగులు జల్లుకుంటూ ఆనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను జరుపుకున్నారు. హోలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నిండాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన వైస్ ఎంపిపి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ముత్తారం మండల యూత్ అధ్యక్షులు రాగుల సతీష్ పటేల్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, ముత్తారం మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య తదితరులున్నారు.

## ఇందిరమ్మ రాజ్యం కోసం కార్యకర్తలు శ్రమించాలి

**- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

పాలకుర్తి, ప్రభాతవార్త.



ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా అహర్నిషలు కృషి చేయాలని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం బసంతనగర్‌లో వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, కేవలం కుటుంబ పాలన మాత్రమే నడుస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. గతంలో ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని, ప్రజలకు న్యాయం జరిగిందని ఆయన అభిప్రాయ పడ్డారు. కెసిఆర్ కుటుంబ పాలనకు చరమ గీతం పాడేందుకు కార్యకర్తలంతా ఇప్పటి నుంచే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గానీ సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర సమ్మయ్యతోపాటు కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాలువ అంజయ్య యాదవ్, బామ్లా నాయక్ తండా గ్రామ ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు బూతగడ్డల రమేష్, కన్నాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కలవేని శ్రీనివాస్ తదితరులున్నారు.

## కరాటే పోటీల్లో నోబెల్ విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



వరంగల్ జిల్లా పరకాలలో జరిగిన 31వ ఇంటర్ స్టేట్ కరాటే పోటీలలో పెద్ద కల్వల నోబెల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు సంజయ్, చైత్రన్ బంగారు పథకం, అక్షి వెండి పథకం సాధించి విజయ పతాకం ఎగురవేశారు. అద్భుత విజయాన్ని పొందిన విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, పాఠశాల కరస్పాండెంట్ ఎ ర్రోజు మోహన్ రాజ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్, కరాటే మాస్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు సేవ చేయనీయని ప్రజా వ్యతిరేక ప్రభుత్వమా సిగ్గు చేటు

**చిన్న ముల్కనూర్‌లో చలివేంద్రం విచ్ఛిన్నంపై బీజేపీ నిరసన**

**బీజేపీ మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మినారాయణ**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ కూడలిలోని బస్టాండ్ వద్ద బీజేపీ పార్టీ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. ఇట్టి చలివేంద్రాన్ని కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేశంలో బీజేపీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక, రాబోయే కాలంలో ఓడిపోతాం అని భయపడి పేదప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటుగా భావిస్తూ ఇలాంటి నీచపు పనులకు పాల్పడకూడదని హెచ్చరిస్తూ బీజేపీ చిగురుమామిడి మండల శాఖ పక్షాన ఖండిస్తున్నట్లు సోమవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. చిన్న ముల్కనూర్ బస్టాండు నుండి దాదాపు 15నుండి 20గ్రామాల ప్రజలు ప్రతి రోజు బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. వేసవి గ్రీష్మతాపం దృష్ట్యా అట్టి వారి కోసం ఉచిత చల్లటి త్రాగునీరు అందించడం తప్పు అంటే ఎలా అని ప్రశ్నించారు. ధ్వంసం చేసిన ఇట్టి చలివేంద్రాన్ని తిరిగి యధావిధిగా ఏర్పాటుచేయాలని డిమాండు చేస్తాన్నామని లేనిపక్షంలో భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్, ఉపాధ్యక్షులు బుద్దార్థి మహేందర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి హరికృష్ణ, పెసరు హరిష్, సిద్ధంకి అనిల్, బూస చంధు, సుప్రీత్, సాయి, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




గత నెలలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్ వారు రాష్ట్ర స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించి జీవిత విలువల ఒలంపియాడ్‌లో పెద్దపల్లి పట్టణానికి చెందిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థినీ, విద్యార్థులు బద్ధిపల్లి చైతన్య, కట్కూరి శృతి ప్రియ ఈ పోటీల్లో కన్సోలేషన్ బహుమతులు సాధించారు. అదేవిధంగా కె.కార్తీక్, బి.అద్వైత్ కృష్ణ, పి.సహస్ర, ఎన్.నిహారిక, ఎం.శ్రీమహాలక్ష్మి, జె.సాత్విక, కె.శశిధర్, జె.సాహితి ప్రియ, జి.శ్రీచరణ్, పి.హన్విత, పి.వర్షిని, కె.శ్రావణి, ఆర్.అశ్వీత, కె.రుత్విక్, సిహెచ్.హరిణిలకు పద్మభూషణ్ డాక్టర్ విజయ భట్కర్, ఇస్కాన్ హైదరాబాద్ బాధ్యులు జయపతాక స్వామిద్వారా ధ్రువీకరించబడిన ప్రశంసా పత్రాలను అందజేయగా, విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్ తదితరులున్నారు.

# అమ్మకానికి ప్రభుత్వ భూమి

**భూప్రక్షాళనకు ముందు...ప్రభుత్వ భూమి..**
**భూప్రక్షాళన తరువాత పట్టాభూమి**
**ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చోచ్చా..?**
**(ప్రభుత్వ భూమిలో) పట్టాతో భూ రియల్టర్ల జోరు**
**తహశీల్దార్ తోట శ్రీనాథ్ పట్టా మార్పిడి భూలీల**
**కలెక్టర్‌కు గ్రీవెన్‌సెల్ ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు**
**విచారణకు ఆదేశించిన కలెక్టర్ శశాంక**

ప్రభాతవార్త ప్రతినిది, మహబూబబాద్

నెల్లికుదురు మండలానికి ఇంచార్జీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన తోట శ్రీనాథ్ చేశాడని ప్రభుత్వ భూమిని కాస్త పట్టాభూమిగా మార్చాడని, తక్షణమే సంబందిత అధికారిపై చర్య తీసుకొని, అక్రమంగా పట్టాచేసిన పట్టాను రద్దుపర్చి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ భూమిగా పరిరక్షించాలని నెల్లికుదురు మండల జర్నలిస్టులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రివెన్‌సెల్‌లో పిర్యాదు చేశారు. గ్రివెన్‌సెల్ ఫిర్యాదు చేసిన అనంతరం జర్నలిస్టు గొల్లపెల్లి విజయబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, లావాణి పట్టా భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని 317సర్వే నెంబర్ భూమిని కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని పట్టాగా చేసుకుని క్రయవిక్రయాలకు పాల్పడానికి సిద్దమౌతున్నారన్నారు. గతంలో మండల జర్నలిస్టులకు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 374లో తేది 06/04/2023న నిర్వహించిన అస్సెన్‌మెంట్ కమిటీ సమీవేశంలో తీర్మాణించి నివేశన స్థలాలు ఇచ్చారన్నారు.కాని ఇట్టి సర్వే నెంబర్‌లో అప్పుడే మండల కేంద్రానికి మంజూరైన కస్తూర్బా గురుకుల పాఠశాల మద్యలో జర్నలిస్టు నివేశిత స్థలాలు ఇబ్బందిగా ఉంటుందని ప్రభుత్వం తీసుకుని, తిరిగి 317సర్వే నెంబర్‌లో సంబందిత నివేశిత స్థలాలను మంజూరి చేయడానికి గాను రెవిన్యు అధికారులు ప్రతిపాదించి, స్థల మ్యాపింగ్‌తో సహా,అధికారులు సర్వే నిర్వహించి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ఉన్నతాధికారులకు నివేదికలు అందచేసినప్పటికి ఎటువంటి అదేశాలు రానికారణంగా మాకు అప్పగించలేదన్నారు.కానీ అట్టి స్థలాన్ని ఖర్చుపెట్టి చదునుచేసుకున్న క్రమంలో, ఈలోగా గత 40సంవత్సరాలుగా నెల్లికుదురు గ్రామంలో ఏనాడు నివాసం ఉండని లాక్కాకుల యాకమ్మ కానీ ఆమే కుటుంబ సభ్యులు కానీ మాకు ఎకరం పట్టా ఐందని,దీనికి మరికొంత స్థలాన్ని కలుపుని సుమారు 2 ఎకరాల వరకు ఖబ్జాకు పాల్పడ్డారన్నారు. అసలు ప్రభుత్వ భూమికి పట్టా ఏమిటీ ? ఇలా అక్రమంగా 2 ఎకరాల వరకు ఖబ్జా చేయడమేమిటీ..? తక్షణమే ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చిగా తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని,పట్టాను రద్దుపర్చి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతున్నట్లు తెలిపారు.





## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి వారి సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తులనుచేసుకోగా అట్టి ఆర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నవారికి తమ పరిధిలో ఉన్న మార్గాల ద్వారా వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి సరైన గైడెన్స్ ఇచ్చి పరిష్కారం దిశగా కృషిచేయాలని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, జిల్లాలోని అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.



## పది, ఇంటర్ పరీక్షలనిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

### అధికారుల సమీక్షసమావేశంలో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పదవ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి ఏప్రిల్ మూడవ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, మార్చి 16నుంచి ఏప్రిల్ 4వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం9గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు పరీక్ష టైం టేబుల్ అని, ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రానికి అనుమతించబడదని పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకవెళ్లాల్సిందిగా తెలిపారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 18సెంటర్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంకలిపి 9363మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతున్నట్లు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సీసీకెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని పరీక్షా జరిగే ప్రాంతాలలో 144సెక్షన్ విధించి జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షా విధులకు హాజరయ్యే సిబ్బందికి గుర్తింపుకార్డులు జారీచేయాలని ఇతరులను ఎట్టిపరిస్థితుల్లో పరీక్షాకేంద్రంలోకి అనుమతించవద్దని, ఫ్లయింగ్ సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామని పరీక్షలకు హాజరైన విద్యార్థులకోసం ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించాలని ఆర్‌టీసీ అధికారులను కోరారు. ప్రశ్నపత్రాలు భద్రపరచడం తరలించడంలో పోస్టాఫీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పరీక్షల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం ఏప్రిల్ మూడవ తేదినుంచి 13వ తేదీ వరకు జరగబోయే పదవ తరగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మూడవ తేదీనుంచి 13వ తేదీవరకు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 6759మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, జిల్లాలో 42పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షల ఏర్పాట్లకోసం 42మంది చీఫ్‌సూపరింటెండెంట్‌లను 42మంది విద్యాశాఖ అధికారలతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రంలోనికి మొబైల్‌ఫోన్, వాచ్, క్యాలిక్యులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని, కేవలం హాల్‌టికెట్ మాత్రమే తీసుకరావాల్సిందిగా పరీక్షాకేంద్రాలకు అరగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఐఈవో బి.శ్రీనివాస్, డీఈవో కె.రాము, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



భూపాలపల్లి, మార్చి06, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 28 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గోన్నారు.

## మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్,మార్చి06,ప్రభాతవార్త:



ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి హాల్లో మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఉదయం 9గంటలకు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారిగా మహిళా డాక్టర్లు పనిచేసే పిహెచ్‌సిలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆరోజు మహిళా డాక్టర్‌లను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ద్వారా మహిళలను సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. ఐడిఓసిలో కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా శానిటేషన్ సిబ్బందిని, అంటెడర్లను, మున్సిపాలిటి వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్డిడిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు జరిగిన క్రీడా పోటీలలో భాగంగా జెండా ఊపి ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అడీషనల్ కలెక్టర్‌ను కలిసి సింధూరంతో బొట్టుపెట్టి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో క్యారం, చెస్, టెన్నికాయిల్, తాడులాగడం, రన్నింగ్, లెమన్ స్పూన్, రన్నింగ్, మొదలగు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షు తెలియజేస్తూ చాలా మంది మహిళా ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొనడం సంతోషించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి కొద్దిసేపు కుర్చీ పరుగు పోటీలో పాల్గొని ఆడారు. ఈ క్రీడా పోటీలలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డిఆర్ఏవో, వైస్ ప్రెసిడెంట్ మాధవిలత, ఈడీ ఎస్‌సి కార్పొరేషన్ సెక్రటరీ వరలక్ష్మి, తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ వద్ద మహిళలు డబుల్ బెడ్ రూమ్ కోసం ఆందోళన

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ అధికారులు నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల జాబితా విడుదల చేసిన జాబితాలో పేరు లేకపోవడంతో ప్రజావాణిలో ధరఖాస్తులు సమర్పించేందుకు మహిళలు తరలివచ్చారు.అయితే డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం ఆర్డీవో కార్యాలయంలో ధరఖాస్తు సమర్పించుకోవాలని తెలియజేయడంతో కలెక్టరేట్ అవతల కొందరు మహిళలు ఆందోళనకు దిగారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూమేష్‌ను

### పరామర్శించిన వైస్ ఎంపిపి ఆవుల సత్యం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన తుమ్మనపెల్లి భూమేష్ ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై వెళుతుండగా ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల పరిషత్ ఉపాద్యాక్షుడు ఆవుల సత్యం సోమవారం ఆసుపత్రికి వెళ్లి భూమేష్ కుటుంబాన్ని పరామర్శించి,మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్‌ను ఆశ్రయించి మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో బాధిత కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చారు.

## తాటిపల్లి బాలికల గురుకులంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లి లోని బాలికల గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్నందున సోమవారం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది విద్యార్థులకు పరీక్ష చేసి అందులో 50 మంది విద్యార్థులకు రక్త నమూనాలను సేకరించారు. 20 మంది కోవిడ్ టెస్టును కూడా నిర్వహించగా వారికి నెగిటివ్ వచ్చిందని అంతేకాకుండా ఆర్టిపిసిఆర్ కి కూడా పంపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. అంతేకాకుండా పలువురు జలుబు, జ్వరంతో ఉన్నవారికి మందులను అందజేశారు. కాగా పాఠశాలలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతే పాటించాలని, అలాగే భోజనశాలలో పరిశుభ్రతతో నిబంధనలను పాటించాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు వహించాలని వైద్యాధికారి సంతోష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సంతోష్ తో పాటు డిపిఎమ్ఓ దేవ్ సింగ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పిట్టల ఎల్లయ్యపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం కేసీఆర్ ముందు చూపుతో కంటి సమస్యలు ఉన్నవారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఉద్దేశంతో గ్రామ ప్రజల వద్దకు కంటి పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో కంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలు చేసుకుని కళ్లద్దాలు తీసుకోవాలని కంటి సమస్యలు ఉన్నవారు మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 29 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో 29 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 4 లక్షల 72500 విలువైన చెక్కులను సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అనేక మంది నిరుపేదలు అనారోగ్యం వల్ల ఖరీదైన వైద్య చికిత్స నిమిత్తం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, రాంపూర్ సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి,



ఓబులాపూర్ సర్పంచ్ పొన్నం సర్వజా, మల్లేశం, రాజారాం, సర్పంచ్ ఎడుపల్లి సుగుణ అశోక్, నాయకులు పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పి హైస్కూల్ ను పరిశీలించిన మానటరింగ్ బృందం

మల్యాల, ప్రభాత వార్త:

రాబోయే టెన్త్ పరీక్షలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల కార్యక్రమాన్ని సోమవారం మల్యాల మండల కేంద్రంలోని జడ్‌పి బాలుర హైస్కూల్ ను మానటరింగ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకించి నిర్వహిస్తున్న తరగతులతో పాటు ప్రీ ఫైనల్ పరీక్షలు సాయంత్రం స్నాక్స్ పంపిణీ పై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు గంగ నర్సయ్య, శ్రీనివాస్, శేషగిరి మహేష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాయమ్మపల్లిలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని బాయమ్మ పల్లి గ్రామంలో రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో ముందస్తుగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం కావేటి రాజు యాదవ్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించారని మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని, అదే విధంగా అన్ని అవకాశలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు ముందుకు వెళ్తూ మన రాష్ట్ర దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని వారన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల కో ఆర్డినేటర్స్ కావేటి రాజ్ యాదవ్, సర్పంచ్ తెలుసూరి కొమురయ్య యాదవ్, పోత్కపల్లి ఏఎస్ఐ మహ్మద్ రియాజ్, ఆలేటి రాజిరెడ్డి, మద్దూరి లింగయ్య యాదవ్, సిసి మల్లయ్య యాదవ్, మహిళ సంఘ అధ్యక్షురాలు ఆలేటి స్వప్న రెడ్డి, తోట రాజేశ్వరి, బండారి పద్మ, రాసాల కోమల, కండెం మమత, మహిళలు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్‌లో ముందస్తు హోలీ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం ఒకరికొకరు రంగు జల్లుకుంటూ ఆనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజమణి, రేణుక, భూలక్ష్మి, శారద, కీర్తన, ఉషా, రేఖ, గౌతమీ తదితరులున్నారు.

## యువత రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించాలి

### -ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కంసాల శ్రీనివాస్

రామడుగు ప్రబాతవార్త:



నేటితరం యువత ప్రస్తుత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆధార్‌స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు కరీంనగర్ కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని దత్తోజిపేట గ్రామంలోని ఒ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన యువకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువజన సంఘాల నాయకులు యువకులు ప్రస్తుత రాజకీయాలపై వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో మార్పు రావాలంటే యువకులంతా కులమత బేదాబిప్రాయాలు లేకుండా ముందుకు సాగాలని అన్నారు. యువకులు రాజకీయాలతో పాటు విద్య ఉద్యోగం ఉపాధి వంటి సామాజిక అవసరాలపై కూడా దృష్టి సారించాలని లేకుంటే మద్యతరగతి కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కునే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెకానిక్ సంఘం అద్యక్షులు తోడేటి బాబు, కంసాల శ్రీనివాస్, యువసేన అద్యక్షులు సంపతి, అశోక్, కరీంనగర్ బిఆర్ఎస్ నాయకులు సాంబయ్య, జల్లి కోటేశ్వర్, పులిపాక వేణు, అంజి, పులిపాక సాయి, గంగ నరేష్, చిలుముల ప్రభాకర్, దొమ్మటి రమేష్, వినోద్, రాహుల్ కుమార్, సంజీవ్, నవీన్, విజయ్, తదితరులు పాల్గోన్నారు.

## మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

రామడుగు ప్రభాతవార్త:



మహిళలు విద్య వ్యాపార వాణిజ్య రాజకీయ రంగాల్లో రాణించడమే కాకుండా ఆర్థిక శక్తిగా ఎదిగి కుటుంబాని కిఅండగా నిలువాలని రామడుగు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భారతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నర్స్ పాఠశాల యాజమాన్యం స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీలను ప్రధానోపాధ్యాయురాలు భారతిని మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముందస్తు హోళి సంబరాలు జరుపుకుని విద్యార్థుల తల్లులకు క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విన్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సంద్యారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ ఫార్మసీ విద్యాదినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాల జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ పోషకాహార సంస్థ, హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... ఫార్మసీ విద్యార్థులు ఆరోగ్యవంతమైన సమాజీ కల్పనకు కృషి సల్పాలని, మందుల వాడకంలో వస్తున్న దుష్ఫలితాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. అనంతరం ముఖ్య అతిథి రాజన్న మాట్లాడుతూ..... జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం ను ఫార్మసీ విద్యారంగానికి పితామహుడైన, సృష్టికర్త అయినటువంటి ప్రొఫెసర్ ఎమ్ఎల్ గ్రాఫ్ జన్మదినాన్ని ఫార్మసీ రంగానికి వారు చేసిన సేవకు గౌరవార్ధంగా జాతీయ ఫార్మసీ విద్యా




దినోత్సవంగా మార్చి 6వ తేది న ప్రపంచమంతా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ ఫార్మసీ విద్యారంగంలో ఉన్న బి ఫార్మసీ కోర్సు ను మొట్ట మొదటిగా మూడు సంవత్సరాల కోర్సు ను 1937 ప్రతిపాదించిన రూపకర్త అని తెలిపారు. ఇట్టి దినోత్సవాలలో క్యాన్సర్ థెరపిలో నూతన పోకడలు అనే అంశం పైన సుదీర్ఘమైన ఉప న్యాసంలో కణాలతో క్యాన్సర్ చికిత్స జరిగే పద్ధతులను వివరించారు. అటు తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ డా. రమ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ... ఫార్మసీ విద్యార్థులు తీరిక సమయంలో గ్రామాలను పర్యటించి ప్రజలకు ఉండే ఆరోగ్య సమస్యల నివారణ పట్ల ముందు జాగ్రత్త చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్గించాలని తెలిపారు. విద్యార్థుల అందరూ తమ సర్టిలో పట్టు సాధించాలని, క్రమశిక్షణ, ధైర్యం, కమ్యూనికేషన్ స్కిల్స్‌లలో మంచి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఫార్మసీ రంగం యొక్క సేవలను మరింతగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. చివరగా ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ.... ఫార్మసీ కోర్సు యొక్క ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ప్రజలలో పేరుకొనియున్న పౌష్టికాహార లోపం, మద్యపానం, ధూమపానం, అంటు వ్యాధులు మొదలగు దుష్ఫలితాల అంశాలపై ప్రజలలో అవగాహన కల్గి ఉంచాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఫార్మసీ, ఫార్మ్ డి విభాగాధిపతులు కె. రామ్ ప్రసాద్, పి. శ్యామ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ. ధనుంజయ, మీడియా ఇంచార్జీ ఇంటి రమేష్, అధ్యాపకులు, విద్యార్థిని,పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి ఒకరికి గాయాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి వద్ద సోమవారం టివిఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లికి చెందిన గుత్తికొండ తిరుపతమ్మ (40) మృతి చెందగా గుత్తికొండ వెంకటేశ్వర్లు (30) తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ వెంకటేశ్వర్లను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జ్యోతిష్మతి లో జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం సోమవారం నిర్వహించారు. ప్రొఫెసర్ మహాదేవ లాల్ ప్రాఫ్ జ్ఞాపకార్థం అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్స్, నార్కోటిక్, సైకోట్రోపిక్ పదార్థాల దుర్వినియోగం, జీవన శైలి వ్యాధుల నివారణకై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రథమ చికిత్స, బహిష్టు పరిశుభ్రత, సంక్రమించే వ్యాధుల గురించి బీ ఫార్మసీ, డి ఫార్మసీ విద్యార్థులు వారి జ్ఞానాన్ని పంచుకున్నారు. డిప్లొమా విద్యార్థులకు వివిధ వ్యాధులు, జీవన శైలి మార్పులను పరిగణలోకి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోస్టర్లు, నమూనాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మనోహర్ సిట్టిబాబు, ఫార్మసీ హెచ్‌డీ ప్రొఫెసర్ పబ్బా పరమేశ్వర్ నాయకత్వం వహించారు. దాదాపు 200 మంది పార్టిసిపెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వరకు వాహనాల తనిఖీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాలతో గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి అర్ధరాత్రి 2గంటల వరకు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించడంతోపాటు బ్రీత్ అనలైజర్ల ద్వారా పరీక్షలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు.చలాన్స్‌లను వాహనదారులతో కట్టించారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో టూటౌన్ సిఐ 2 అప్జలోద్దిన్, ఎస్ఐలు శ్యాంపటేల్, కళాధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులైన చిన్నారి విద్యార్థులు

– సెయింట్‌మధర్ థెరిస్సాలో అలరించిన పట్టభద్రుల దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో చిన్నారి విద్యార్థులు పట్టబద్రులుగా కొలువుతీరి పలువురుని ఆకర్షించారు. ఈ మేరకు పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ అధ్యక్షతన పట్టభద్రుల దినోత్సవం నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు యూకేజి పూర్తి చేసుకుని ఒకటవ తరగతికి చేరుతున్న సందర్భంగా విద్యార్థులను పట్టభద్రుల దినోత్సవం సందర్భంగా వారికి మెమోంటోలను బహుకరించి పట్టభద్రుల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ అంబటి రజిత ముఖ్య అథితిగా హజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్పోరేటుకు దీటుగా విద్యను అందించడం అభినందనియమని అన్నారు. విద్యార్థులను పట్టభద్రులుగా సత్కరించడం హర్షనీయమని అన్నారు. వారిలో చదువుకోవాలని జిజ్ఞాస మరింత పెరుగుతుందని అన్నారు. కరీంనగర్ హైద్రాబాద్ ప్రాంతాలలో లభించే విద్య ఈ పాఠశాలలో లభించడం అభినందనియమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమోంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంబోజి శేఖర్, ట్రస్మా మాజీ నాయకులు కుర్మచలం రత్నాకర్, ఉపాధ్యాయులు విజయశ్రీ, మార్త లిల్లి, గౌతమి, పద్మ, మేరి, శైలజ, కరుణ, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది జాతీయ పురస్కారానికి ఎంపికైన చత్రపతి రచన 'విశ్వతేజం'

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రముఖ పుస్తక రచయిత సీని పాటల రచయిత తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ రచించిన విశ్వతేజం పుస్తకం 2023 ఉగాది పురస్కారానికి జాతీయ స్థాయిలో ఎంపికైంది. ఈ మేరకు కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్య సాంస్కృతిక బాషా సేవ రంగాలలో కృషి చేసిన వారికి కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం ద్వారా తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ రచించిన పుస్తకం విశ్వతేజంను పంపించగా జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ నెల 19న బెంగుళూర్‌లోని ఇండో ఏషియన్‌విద్యా సంస్థల ప్రాంగాణంలో ఈ జాతీయ పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు చైర్మెన్ డా. మాల్యాద్రి బొగ్గవరపు, ప్రధాన కార్యదర్శి కల్లె వెంకటేశ్వర శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా చత్రపతిని పలువురు అభినందించారు.

## ఐజల్ వాటర్‌ప్లాంట్ ఆద్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఐజల్ స్టేషన్ వాటర్ ప్లాంట్ నిర్వహకులు పబ్బ సత్యనారాయణ సహకారంతో బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి చలివేంద్రాన్ని ఆర్‌టిసి డిఎమ్ మల్లేశం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వేసవిలో ప్రయాణీకులకు దాహర్తిని గుర్తించి ఉచితంగా మినరల్ వాటర్ అందిస్తున్న పబ్బ సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్బ సత్యనారాయణ, ఆర్‌టిసి సిబ్బంది లక్ష్మీకాంతరావు, బాలయ్య, గుడాల సుదీర్, రాజలింగం, పెద్దెల్లి శ్రీనివాస్, మహేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఇంటిపన్నులను 40% తగ్గించాలి

– జిల్లా బిజేపి కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:
మున్సిపల్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులను 40% తగ్గించి ప్రజలను ఆదుకోవాలని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలోతెలిపారు. రాష్ట్రంలో తొమ్మిదెళ్లుగా అధికారంలో కొనసాగుతున్న కెసిఆర్ ప్రభుత్వం వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజల నుండి దోచుకుంటుందని అన్నారు. గ్యాస్ ధర పెంపుపై రోడ్లపైకి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం సరికాదని చేతనైతే పన్నులో 40% తగ్గించి చిత్తశుద్ధి చాటుకోవాలని సవాల్ విసిరారు. ప్రతి ఊరూర డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పన్నులను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

## పాఠశాలను తనికి చేసిన డిఇఒ

చొప్పదండి ప్రబాతవార్త:
చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్ వి జనార్దన్‌రావు తనికి చేశారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థుల సంసిద్దతపై తనికినిర్వహించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రెండవ దఫా నిర్వహించే ప్రిఫైనల్ పరీక్షలో విద్యార్థులందరూ ప్రతిభ కనబర్చాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన వైస్ ఎంపిపి

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ముత్తారం మండల యూత్ అధ్యక్షులు రాగుల సతీష్ పటేల్, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, ముత్తారం మండల బిసి సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య తదితరులున్నారు.

## ఆహ్వాన పత్రికలు, పోస్టర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం లక్కారం గ్రామంలోని కోదండ రామాలయం నూతన దేవాలయ మూర్తి ధ్వజ స్తంభ స్థాపన ఆహ్వాన పత్రికలు, పోస్టర్‌ను సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 15 నుంచి 17 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి వొద్ది తిరుమల తిరుపతి, వార్డు సభ్యులు చిలువేరి నరేష్, వీరగోని సారయ్య, కాసిపేట అయిలమ్మ మధునయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్, గ్రామస్తులు గాదనవేన కుమార్, చిలువేరి న ర్సయ్య, చిలువేరీ ధర్మయ్య, గుర్రాల పోషాలు, కనవేన రవి, కంపా మోహన్, దామరకొండ బుచ్చయ్య, బర్ల బుచ్చయ్య, కిలిశెట్టి రమేష్, కిలిశెట్టి సదానందం, రామగిరి రాజబాబు, బత్తిని ధనుంజయ్, బర్ల సదానందం, అగ్గిమళ్ల కొమురయ్య తదితరులున్నారు.

## నిధులు మంజూరు చేయాలని వినతి

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు చిలివేరి లక్ష్మణ్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో పంచాయతీ భవనం లేక గత 11 సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## ముగిసిన కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు

**- విజేతగా నిలిచిన 25వ వార్డు జట్టు**

**- ట్రోఫీ, నగదు బహుమతి అందజేసిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




సిఎం కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెసిఆర్ కప్ 2023 క్రికెట్ పోటీలు అట్టహాసంగా జరిగి ముగిశాయి. ఈ మేరకు ఈ పోటీల్లో విజేతగా పెద్దపల్లి 25వ వార్డు జట్టు నిలిచింది. రన్నర్ జట్టుగా 36వ వార్డు టీం నిలిచింది. ఈమేరకు ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి చేపట్టగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్టుకు ట్రోఫీ, 50వేల రూపాయల నగదు, రన్నర్ జట్టుకు 25వేల రూపాయల నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయ, సహాకారాలను అందిస్తుందని అన్నారు. యువతను ప్రోత్స హించాలనే ఉద్దేశ్యంతోనే ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులకు తనవంతుగా సహాయం అందిస్తానని అన్నారు.

## జెసి నేతలతో జిఎం అత్యవసర సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం రీజియన్‌లోని ఓబి కాంట్రాక్టు కార్మికులు సోమవారం నుంచి



సమ్మెలోకి దిగిన నేపథ్యంలో గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ చొరవతో సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ కార్పొరేట్ హనుమంత రావులు జెఎసి నాయకులతో జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం అయ్యారు. ఓబి కాంట్రాక్టు కారి ్మకుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం యాజమాన్యం తరుపున చొరవ చూపుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సమ్మె నిర్ణయంపై పునఃపరిశీలించాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులను కోరారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు కౌశిక హరి, బుర్ర తిరుపతి, కుమారస్వామి, వెంకన్న, రమేష్, విశ్వనాథ్, అధికారులు లక్ష్మినారాయణ, రాజేంద్ర ప్రసాద్, సలీం, వీరారెడ్డి తదితరులున్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, పెద్దకాపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఉరుమడ్లలలోని ప్రగతి, సాయి విద్యానికేతన్ పాఠశాలల్లో సోమవారం స్వపరిపాలనా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి బహుమతులను అంద జేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, బుగ్గోజు రామ లింగాచారి, పంతంగి నర్సింహ, కరస్పాండెంట్ గుత్తా మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ పాపయ్య, మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి దేశబోయిన స్వరూపా నర్సింహ, ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఆవుల నర్సింహ, ఆవుల మంజుల జానయ్య, నాతి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాతి శ్రీలత, మద్దెల అండాలు, మేడబోయిన ధనలక్ష్మి, కాటం సత్తయ్య, గోలి గణేష్, రేణుక, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ గ్రామశాఖ పూర్వ కమిటీని రద్దు చేసి 14 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునా ్నరు. యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా దొంతరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దోర్నాల వంశీ, ప్రధాన కార ్యదర్శిగా జిలా ్ల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ సోహెల్, సలహాదారుడిగా అన్నెబోయిన దిలీప్, కార్యవర్గ సభ్యులుగా కంకల ఉదయ్‌కుమార్, దొ ంతరబోయిన సాయి, రెడపాక కిషోర్, సగ్గాల కిరణ్, చెరుకు రవికాంత్, బొడిగె ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జి జవాజి మహేష్, జోగు నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, కార్యవర్గాని కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వార్డు స్థాయి నుండే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బంద కిష్టయ్య, పార్టీ నాయకులు దుబ్బ కుమారస్వామి, అన్నెబోయిన రమేష్, బుస్సు మధుసూదన్, చెరుకు రామలింగం, అంబాల ప్రవీణ్, మారగోని అంజయ్య, అన్నెబోయిన కిష్టయ్య, దొంతరబోయిన శేఖర్, కాసర్ల రాజు, బొడిగె రామకృష ్ణ, మిద్దెల మధు, చెరుకు వెంకటేష్, మహ్మద్ గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త



చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్స వాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపా ధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను భోదించారు. హెచ్ఎంగా హనీ, జిల్లా కలెక్టర్‌గా సాత్విక, ఎమ్మెల్యేగా వరుణ్ సందేశ్, జిల్లా విద్యాధికారిగా గీత, మండల విద్యాధికారిగా మణికంఠ, సర్పంచ్‌గా ప్రశాంత్, ఎంపీడీవోగా క్రాంతి, తహసీల్దార్‌గా భావన, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ బుస్సు మధుసూదన్‌లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, భాస్కర్‌రెడి ్డ, విద్యావాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



అర్హులైన వారందరూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు శూపూరి రవీందర్ అన్నారు. సోమవారం 98, 100, 103 బూత్‌లలో ఆయుష్మాన్ భారత్‌కు సంబం ధించిన ఈ కేవైసీ కార్యక్రమాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిట్టా కృష్ణ, కన్నెబోయిన మహాలింగం, పల్లపు బుద్ధుడు, పల్లె వెంకన్న, కోళ్ల స్వామి, చికిలంమెట్ల అశోక్, పల్లపు రాజశేఖర్, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సబ్ జూనియర్ త్రో బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



జాతీయ సబ్ జూనియర్ త్రోబాల్ పోటీలకు స్థానిక గ్రీన్ గ్రో స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు నెక్కంటి సాయి జస్వంతి, బక్కతట్ల హేమంత్‌లు జాతీయ సబ్ జూనియర్ పోటీలకు ఎన్నికయ్యారని తెలిపారు. హైద్రాబాద్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బిలాస్‌పూర్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండ వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, పోల గోవర్ధన్, పీఈటి రాము తదితరులు అభినందించారు.

## ఇండ్ల పట్టాల పంపిణీ

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన ఆయూబ్‌నగర్ కాలనీకి చెందిన ఎస్‌కె మస్తార్, సయ్యద్, బష్పర్‌లకు ఇళ్ల పట్టాలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అందజేశారు. జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన మూడు కుటుంబాలకు పట్టాలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పట్టాలు అందేలా సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర ్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు మెండే సైదులు, జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, జిగిని భిక్షంరెడ్డి, జయారపు శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

కోదాడ రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసి డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని సోమవారం డిపోలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ప్రముఖ వైద్యురాలు ప్రమీల శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ ఎంతో ఓపికతో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కండక్టర్‌లను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ బి. సైదులు, మహిళా ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రెస్‌క్లబ్ ప్రమాణ స్వీకారం





- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కేటీఆర్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 06, ప్రభాతవార్త :** సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం పట్టణంలోని టౌన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి వరకాల ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు అయితం రఘువీర్ గౌడ్ కోశాధికారి కాయితీ మహేందర్, సహాయ కార్యదర్శి రాపెల్లి బాస్కర్, కార్యవర్గ సభ్యులు అల్లె రమేశ్, నాయిని బాబు, దాసరి శిరీష, జాన దయానంద్, అన్సారీ అలీ, జక్కని రాజారమేష్‌లచే మంత్రి కెటిఆర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సీనియర్ జర్నలిస్ట్‌లు ఊరడి మల్లిఖార్జున్, టివి నారాయణ, మచ్చ ఆనందం, రాచ లక్ష్మన్, పాలమాకుల శేఖర్, కిషన్ పాల్గొన్నారు.

## రగుడు జంక్షన్ అభివృద్ధికి శంకుస్థాపన



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల రెండవ బైపాస్ రగుడు కూడలి అభివృద్ధి,సుందరీకరణకు మంత్రి కేటిఆర్ సోమవారం శంకుస్థాపన చేశారు.సిరిసిల్ల పట్టణానికి రెండవ బైపాస్ కూడలి అభివృద్ధికి 7కోట్ల 70లక్షలతో బైపాస్ కూడలి అభివృద్ధికి లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఉర్దూ అకాడమి చైర్మన్ ముజీబుద్దీన్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్,సెస్ చైర్మన్ చిక్కల రామరావు, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబందు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య,మజీద్ కమిటి అధ్యక్షుడు షేక్ యూసుఫ్, ఆర్‌డివో శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల్లలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించి సైన్స్ ఫెయిర్‌ను తిలకించిన మంత్రి కేటీఆర్

- ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలిస్తున్న రాష్ట్రం తెలంగాణే - మంత్రి కేటీఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణానేనని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో కంటే ఎక్కువగా వేతనాలు అందిస్తున్నామన్నారు. ఆశా వర్కర్లను ప్రభుత్వం కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ తంగళపల్లి మండలం జిల్లెల్లలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పల్లె దవాఖాన, బస్తీ దవాఖాన, హెల్త్ ప్రొఫైల్, ఉచిత డయాగ్నస్టిక్ సేవలు, కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయని వెల్లడించారు. అంతకు ముందు జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్, సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను తిలకించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారు రూపొందించిన ప్రాజెక్టులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, సామాజిక సేవా కార్యకర్త, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్, సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 40 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా అధికారులు భావించాలని అన్నారు.ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గంగయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వికలాంగులకు ఉచితంగా బుక్స్ అందజేసిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వికలాంగుడు ఇచ్చిన ధరఖాస్తుల మేరకు వెంటనే స్పందించి గ్రూప్ ఫోర్ట్ సంబంధిత మెటీరియల్ బుక్స్‌ను ఉచితంగా అందజేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాష.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగుతల జిల్లా అధికారి సాయిబాబా,సునీత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధ్యానత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్,కోరుట్ల ఆర్డీవో వినోద్‌కుమార్,ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్





**జగిత్యాల,ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ మంద మకరంద్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని గీతభవన్‌లో మున్సిపల్ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళ ప్రజలను సిబ్బందిని శాలువాలతో సన్మానించి,ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు.వీటికి తోడు జనరల్ స్థానాల్లోనూ మహిళల పోటీ పడడం వల్ల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎక్కువగా మహిళా ప్రతినిధులే ఉన్నారన్నారు.మహిళలు కేవలం గృహిణి కాకుండా అంతరిక్షం వరకు వెళ్లే స్థాయికి ఎదిగారన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందించే పావలా వడ్డీ రుణాలకు సంబంధించిన రూ.4 కోట్లు వడ్డీ మాఫీ ద్వారా వచ్చిన నిధులను త్వరలోనే మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ కమీషనర్ నరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.